



# విజయభాను

విశాఖపట్నం, శనివారం 26-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 117 పేజీలు : 8 వెల : 1 రూపాయి





## మహిళలలో గౌరవాభ్యున్నతికే డ్వాక్రా సంఘాలు

- అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారు
- డ్వాక్రాసంఘాలు నా మానసపుత్రిక
- రెండు నెలల్లో రూ.10వేలు వేస్తాం
- మహిళలకు హెల్త్ కార్డులు, స్మార్ట్‌ఫోన్‌లు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




విశాఖపట్నం: డ్వాక్రా మహిళలతో తన అనుబంధం తరతరాల రుణానుబంధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభి వర్ణించారు. శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించిన పసుపు - కుంకుమ-2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.

పసుపు - కుంకుకుమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు ఉద్వేగానికి లోనయ్యారు. డ్వాక్రా మహిళలను చూస్తుంటే కొండంత ధైర్యం వస్తుంది. విశాఖలో ఇంతమంది ఆడపడుచులను చూస్తుంటే కలో! నిజమో! తెలియడం లేదు. మీ అండతో కొండనైనా బద్దలు గొట్టే శక్తి నాకు వస్తుంది. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి ప్రపంచంలో ఒక్క తరువాయి 2లో..

## భాగస్వామ్య, సమసమాజ లక్ష్య, రాజ్యాంగ అమలుకు ప్రతీక
# గణతంత్ర దినోత్సవం

### భారత 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగం



న్యూ ఢిల్లీ : భారత 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మీ అందరికీ నా శుభాకాంక్షలు. మన ప్రజాస్వామ్య. గణతంత్ర విలువలను ఒక సారి గుర్తు చేసుకునే పవిత్ర సమయం ఇది. సమాజం, పౌరులందరి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం పట్ల కట్టుబాటును పునరుద్ఘాటించే సందర్భం ఇది. అన్నింటి కన్నా మించి భారతదేశం, భారతీయత స్ఫూర్తిని వేడుకగా నిర్వహించుకునే సమయం ఇది.

ప్రతీ ఒక్క గణతంత్ర దినోత్సవం విలువైనదే. అలాగే గణతంత్ర జీవనంలో కూడా ప్రతీ ఒక్క రోజూ ఎంతో విలువైనది. ఈ సంవత్సరం మరింత ప్రత్యేకమైనది. అక్టోబర్ 2వ తేదీన మనందరం ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో అణచివేతకు గురవుతున్న సమాజాలన్నింటిలోనూ వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న స్ఫూర్తిని రగిలించిన మహాత్మాగాంధీ 150వ జన్మదినోత్స వాన్ని నిర్వహించుకోబోతున్నాం. మన గణతంత్రం నైతిక దిక్సూచిగా గాంధీజీ చిరస్థాయిగా నిలుస్తారు. మన విధానాలు, కార్యక్రమాల న్నింటికీ ఆయన బోధనలే ఇప్పటికీ మార్గదర్శకం. ఆయన 150వ జన్మదినోత్సవం ఒక్క భారత దేశానికే కాదు, యావత్ తరువాయి 4లో..

## ఎన్నికల ప్రణాళికపై ఫిబ్రవరిలో చర్చిస్తాం

- జనసేన, వామపక్ష పార్టీల నేతల భేటీ
- ఈవీఎంలు లోపభూయిష్ఠంగా ఉన్నాయి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



విశాఖ సిటీ: ఎన్నికల ప్రణాళికపై ఫిబ్రవరిలో చర్చిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలోని రిషికొండలో జనసేన, వామపక్ష పార్టీల నేతలు భేటీ అయ్యారు. తరువాయి 2లో..

## ఓటు హక్కు వినియోగంతోనే సుపరిపాలన సాధ్యం

### విశాఖ జిల్లా కలెక్టర్ కె. భాస్కర్



వార్త 2వ పేజీలో..







## మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారత రత్న ప్రదానం



న్యూఢిల్లీ: మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారత రత్న ప్రకటించారు. దివంగత ఆర్ఎస్ఎస్ నేత నానాజీ దేశ్‌ముఖ్, అస్సామీ జానపద గాయకుడు భూపెన్ హజారికాలకు కూడా భారత రత్న ప్రకటించారు. నానాజీ దేశ్‌ముఖ్, భూపెన్ హజారికాలకు మరణానంతరం ఈ పురస్కారాన్ని ప్రకటించారు.

## వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి

వార్త 2వ పేజీలో..









# చిన్నశ్రీను అరెస్ట్ : వైసీపీలో ఉద్రిక్తత

**- జిల్లా నేతలు పోలీసులతో వాగ్వివాదం**

**- జామి పోలీస్ స్టేషన్‌లో హైడ్రామా**





విజయనగరం: జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయ కర్త మజ్జిశ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఒక్కసారిగా జిల్లా వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఒక్కసారిగా మజ్జిశ్రీనివాసరావు(చిన్నశ్రీను) అరెస్టు వెనుక కారణాలేంటో తెలియకపోవడంతో కార్యకర్తల్లో, నాయకుల్లో ఈ విషయం చర్చనీయాంశమైంది.వివరాల్లోకి వెళితే....గురువారం సాయంత్రం జిల్లాలో నెల్లిమర్ల నియోజకవర్గంలో ఓటరు సర్వే చేస్తున్న యువకులతో వైసిపినేత చిన్నశ్రీనుకు మధ్య జరిగిన వాగ్వివాదమే దీనికి కారణంగా భావిస్తున్నారు. దీనిపై వైసిపి నేతలు స్పందిస్తూ...సర్వే పేరుతో ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో టీడీపీ వ్యతిరేక ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని, సెంటర్ ఫర్ సోషియో పొలిటికల్ అనాలసిస్(ఎస్‌పీఏ) అనే బెంగళూరుకు చెందిన సంస్థ పేరుతో సీఎం చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. సర్వే చేస్తున్న సభ్యుల ఎంపిక మొదలు.. వారికి ఇచ్చే ట్యాబ్‌లు సైతం ప్రభుత్వ పెద్దల నుంచే సరఫరా చేసినట్లు సమాచారంపై వైసిపి స్వే చేస్తున్న వారిని నిలదీయటం జరిగింది. గత పుష్కరాల్లో ఉపయోగించిన ట్యాబ్‌లతోనే సర్వేలు చేస్తున్నరని భావించారు. 10 మంది సర్వే సభ్యులను ఓ టీడీపీ యూత్ లీడర్ పర్యవేక్షిస్తున్నారు. సర్వే చేస్తున్నవారికి రోజుకు రూ.వెయ్యితో పాటు భోజన, వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఇక ఈ ట్యాబ్‌లన్నింటినీ అమరావతి మానిటరింగ్ సెంటర్‌తో అనుసంధానించారు. ఈ ట్యాబ్‌ల ద్వారా సమాచారం అందిన వెంటనే వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, సర్వే చేస్తున్న టీమ్‌ను స్వయంగా నారా లోకేష్ పర్యవేక్షిస్తున్నారనిపతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది.

అసలేం జరిగింది.?

విజయనగరం జిల్లాలో కొంతమంది యువకులు సర్వే పేరిట ప్రభుత్వ వ్యతిరేకుల వివరాలు నమోదు చేసుకుంటున్నారని అనుమానిస్తూ...అడ్డగించారు. దాంతో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆ యువకులను పోలీసులకు అప్పగించారు. ట్యాబ్స్‌లో ఓటర్ల లిస్ట్ పెట్టుకుని సర్వేలు చేయటం విరుద్ధమని, ఇలా చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పనితీరు, పథకాల మీద అభిప్రాయం కోరుతూ వస్తున్న ఫోన్ల ఆధారంగా ఈ సర్వేలు సాగుతున్నట్లు విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పిన ట్యాబ్స్‌లో నమోదు చేసుకోవడంతో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలకు అనుమానం వచ్చింది. దాంతో వారిపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ వ్యవహారంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళనకు సిద్ధమవుతుండటంతో పోలీసులు ముందస్తు అరెస్టులకు దిగారు. జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని జామి పోలీసు స్టేషన్‌కు తరలించారు. నాయకుల అరెస్ట్‌తో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

పోలీసుల వాదన: ప్రజల మనోభావాలు తెలుసుకునేందుకు సర్వేలు ఎవరైనా, ఏ సంస్థ అయినా జరుపుకోవచ్చు.సర్వేలో పాల్గొనడం, పాల్గొనకపోవడం ప్రజల వ్యక్తిగత ఇష్టం. ఓటర్ల జాబితా సియు.ఆంధ్ర.ఎన్ఐసిఇన్ వెబ్ సైట్లో ఉన్నాయి. ఎవరైనా,ఎప్పుడైనా వాటిని పరిశీలించుకోవచ్చు. టాబ్లు, లాప్‌టాప్‌ల్లో ఓటర్ల జాబితా ఉండడం తప్పుకాదు. అనైన్లో ఓటర్ల జాబితాను సర్వేనిర్వహించేవారు మార్చలేరు. వారిపైదాడులు చేయడం, లాబ్‌టాప్‌లు లాక్కోవడం చట్టరీత్యా నేరం.

అయితే ఇంత నిర్బంధమా?

ఎంత పెద్ద తప్పో చేసినట్టు కనీసం 41 నోటీస్ ఇచ్చి పూచికత్తుపై కోర్టుకు హాజరుపర్చకుండా తెల్లవారుఘూము నుంచి ఇంత నిర్బందం చేయడం అవసరమా? అని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. నిన్న పి.రేగలోని కుమిలి గ్రామంలో జరిగిన సంఘటన..నేడు జామి పోలీస్ స్టేషన్‌లో అరెస్టు...ఏ నియోజకవర్గంలో ఏ జరిగినా..ఆలి మరొక పోలీసు స్టేషన్ పరిధిలోకి ఎందుకు తీసుకెళ్ళినట్టు అన్నదే ప్రశ్న. ఇక ఒక ఓక్స్‌వేగన్, జగన్‌పై హత్యాయత్నం..నేడు ఓటర్ల జాబితా నమోదుపై వివాదం ఇలా చాలా ముఖ్య సంఘటనలో చిన్న శ్రీను ప్రత్యక్ష సాక్షి కావడం గమనార్హం.

## అశ్లీల నృత్యాలు వేస్తే అరెస్టు చేస్తాం



అనకాపల్లి : అనకాపల్లిలో నేడు జరగనున్న గవరపాలెం గౌరీ పరమేశ్వరుల తీర్థ మహోత్సవ సంబరం పిల్లలతో కలిసి కుటుంబ సమేతంగా చూసే విధంగా స్టేజ్ ప్రోగ్రాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని అనకాపల్లి డిఎస్పీ ప్రసాదరావు అన్నారు. స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌరమ్మ పండుగలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమాలు నిర్వహిం చాలని అన్నారు. ఈ గౌరమ్మ పండుగకి 10 మంది సిఐలు, 35 మంది ఎస్ఐలు 400 మంది పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసామన్నారు. ప్రతీ స్టేజి వద్ద 10 మంది పోలీసులు గస్తీ ఉంటారని, సంబరం మొత్తాన్ని డ్రోన్ కెమెరాలతో కవర్ చేస్తామని, స్టేజ్ వద్ద ఉన్న ఎస్పై దగ్గర పాకెట్ కెమెరాలు ఉంటాయని, వీటి ద్వారా కంట్రోల్ రూమ్‌కి అనుసందానమై ఉంటాయన్నారు. ఎక్కడ స్టేజిపై అశ్లీల కార్యక్రమాలు నిర్వహిం చినా వెంటనే ప్రోగ్రాం ఆపేసి అరెస్టులు చేస్తామని, ఆయన హెచ్చరించారు. చట్టాన్ని ఉల్ల ఘించి ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు తలపెట్టవద్దని, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు తెలిపారు. ప్రోగ్రాం జరుగుతున్న స్టేజిమీద మైక్ కోసం మాత్రమే పర్మిషన్ ఇచ్చామని, రాత్రి 10 గంటలకు కార్యక్రమాలు ప్రారంభించి రాత్రి 2 గంటలకు ముగించాలని పట్టణంలో ఉన్న, ప్రతీ వైన్‌షాపుకు మందు అమ్మకుండా తాళాలు వేస్తామని, డోర్ వెనకనుండి ఎవరైనా మందు అమ్మితే అక్కడికక్కడే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. అలాగే, గౌరమ్మ పండుగ కారణంగా ట్రాఫిక్‌పై ఆంక్షాలు విధించామని పెందుర్తి, సబ్బవరం వైజాగ్ నుండి వచ్చే బస్సులు డైట్ కాలేజీ మీదుగా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వస్తాయని, యలమంచిలి వైపు వెళ్లే బస్సులు, బైపాస్ గుండా వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ సిఐ తాతారావు, ట్రాఫిక్ సిఐ కిరణ్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

## పురపాలక ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం : విజయనగరం పురపాలక ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పనిచేస్తూ పురపాలక అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.అప్పలరాజు, భాస్కరరావు, ఎల్.గోవిందరావు, టి.వి.పి.అప్పారావు, బి.నిర్మల, కె.భారతి, కె.కిరణ్, బి.వినోద్‌కుమార్, టి.శామ్యూల్‌రాజు, కె.సోమేశ్వరరావు, ఎస్.రోజావెంకటలక్ష్మి, వి.నర్సింగరాజు, బి.ఈశ్వరరావు, రమేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో మూడు రోజులపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు

మధురవాడ : పరిపాలన అధికారి టి.విశ్వనాధ్ రెడ్డి అందించిన వివరాలప్రకారం శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, బాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో శ్ర నటరాజ నిలయ చర్మచిత్ర ప్రదర్శన కమిటీ ,కాకినాడ వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీనివాస కళ్యాణం ,ఆదివారం సాయంత్రం సీతాకళ్యాణం తోలుబొమ్మలాట మరియు సోమవారం సాయంత్రం 6 గంటలకు భేటీ బడవో ,భేటీ బచావో మొదలగు కార్యక్రమాలు ప్రదర్శించబడునున్నాయని తెలిపారు.

## భీమిలీలో అన్న క్యాంటీన్ పరిశీలన



భీముని పట్నం : భీమిలి ఇంచార్జీ విజయ్ బాబు శుక్ర వారం భీమిలిలో ఉన్న అన్న క్యాంటీన్ ఉచిత భోజన సౌకర్యం ఎలా జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భీమిలి యం.పి.పి యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్ భీమిలి డివిజన్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్ , ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు బి ఆర్ బి నాయుడు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ వితరణ

విజయనగరం: ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పనిచేయుచున్న హెడ్ కానిస్టేబులు పట్టణంలోని గంటస్థంభం పరిసరాలలో సంచరిస్తున్న కొంత మంది పేద వృద్ధులకు బట్టలు, పండ్లును, శుక్రవారం సమకూర్చారు. విజయనగరం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబులుగా పనిచేయుచూ, గంటస్థంభం వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్. నాగఆదిత్యకు గంటస్థంభం పరిసరాల్లో ఆకలితో ఉన్న నలుగురు వృద్ధుల్ని గుర్తించి వెంటనే, వారి వివరాలు తెలుసుకొని, యోగ క్షేమాలు గురించి విచారించారు. అనాధ వృద్ధుల అవసరాలను గుర్తించి, వారికి బట్టలు, పండ్లును ఏర్పాటు చేశారు. డిఐజి జి. పాలరాజు స్ఫూర్తితో తాము కూడా వృద్ధులకు ఏదో రకంగా సేవలందించాలనేలక్ష్యంతో కార్యక్రమాలు చేపడు తున్నట్లుగా ట్రాఫిక్‌హెచ్‌సి ఎస్.ఎన్.ఆదిత్య తెలిపారు.

## ఇగ్నోలో జాతీయ ఓటరు దినోత్సవం




విశాఖపట్నం : భారత ప్రభుత్వ కేంద్ర ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినం సందర్భంగా శుక్రవారం ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఇగ్నోవిశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు ఇగ్నో ఉద్యోగులు, అధికార్లు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ దేశంలోని పౌరులందరూ ఓటుకున్న విలువను గ్రహించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే ఆయుధంగా ఓటును గుర్తించాలని, తాము వేసే ఒక్కో ఓటు తమ జీవితాల్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతీ పౌరుడు ఓటు వేయడాన్ని కేవలం ఒక సరదా వ్యవహారంగా కాకుండా, దాన్ని ఒక సామాజిక భాద్యతగా భావించాలని, ఎటువంటి కుల, మత, వర్గ, ప్రాంత, భాషా ప్రలోభాలకి లోనుకాకుండా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తును, ప్రజల జీవితాలని ప్రభావితం చేసే ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిపించడంలో అందరి సహకారాన్ని ప్రభుత్వాలకి అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి.రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

విజయనగరం: అలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవం, జాతీయ పర్యాటక దినోత్సవములను పురస్కరించుకుని ఫోర్ట్ సిటీ పాఠశాలలో చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. భారతీయత, లౌకిక రాజ్యం, పర్యాటకం తదితర అంశాలపై ఏర్పాటు చేసిన పోటీలో 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఓటు హక్కు వినియోగంతోనే సుపరిపాలన సాధ్యం

విశాఖపట్నం: తమకు మంచి పాలన అందించే వ్యక్తుల్ని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని జిల్లా కలెక్టరు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం జీవీఎంసీ వద్ద ర్యాలీకి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఎన్నికల రోజున ఓటు హక్కు వినియోగించుకోకుండా బాధ్యతను విస్మరించడం తగదన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఎవరైతే మంచి పరిపాలన అందజేయగలరో ఆలోచించి, గ్రహించి ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోని పౌరులు ప్రశ్నించే హక్కును ఎలా ఉపయోగించు కుంటారో ఆలోచించాలన్నారు. యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా అందరికీ అవగాహన కల్పించాలన్నారు. తరువాత కలెక్టరు అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జీవీఎంసీ గాంధీ జంక్షన్ నుండి ఉడా చిల్డ్రన్ ఎరీనా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ జి సృజన, జిల్లా రెవిన్యూ అధికారి సి. చంద్రశేఖర రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి తేజ్ భరత్, ఇతర అధికారులు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి

హైదరాబాద్ : ఏపీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, నెల్లూరుకు చెందిన కనుమూరు రవిచంద్రారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం లోటస్‌పాండ్‌లో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. రవిచంద్రారెడ్డితో పాటు పాతపట్నంకు చెందిన నారాయణ మూర్తి కూడా పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ టీడీపీతో కుమ్మక్కైందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, టీడీపీ నాయకులు రహస్య ఎజెండాతో ముందుకు వెళ్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తీరు నచ్చకపోవడంతోనే వైఎస్సార్‌సీపీలో చేరామని తెలిపారు. 60 నుంచి 70 అసెంబ్లీ స్థానాల్లో 10 వేల ఓట్ల చొప్పున చీల్చడానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి టీడీపీతో ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

## ఎన్నికల ప్రణాళికపై ఫిబ్రవరిలో చర్చిస్తాం

రాష్ట్రంలో ప్రజా సమస్యలతో పాటు ఎన్నికల పొత్తులు, ఎన్నికల ప్రణాళిక అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో జనసేన అధినేత పవన్ మాట్లాడుతూ.. ఈవీఎంలు లోపభూయిష్ఠంగా ఉన్నాయన్నారు. ప్రజాసమస్యలపై వామపక్షాలు, జనసేన గత రెండేళ్లుగా కలిసి పనిచేస్తున్నాయని, భావజాలమే తమను కలిపిందన్నారు. శుక్రవారం వామపక్షాల నేతలతో జరిగిన సమావేశంలో ఆరేడు అంశాలపై కీలకంగా చర్చించినట్టు చెప్పారు. పర్యావరణ కాలుష్యం, భూసేకరణ విధానం, మైనింగ్ పాలసీ, గతంలో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఎఫ్‌సీ నివేదిక అంశాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించినట్టు చెప్పారు.

ఆ బాధ్యత ఈసీదే: సురవరం


దేశంలో ఈవీఎంలపై వస్తోన్న ఆరోపణల్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానిదేనని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రధాన సమస్యలపై రాబోయే కాలంలో ఎలా వెళ్లాలనే అంశంపై ఈ రోజు సమావేశంలో చర్చించినట్టు చెప్పారు. ప్రజల్ని చైతన్యమంతం చేసి నిర్వహించాల్సిన పోరాటాలపై అవగాహనకు వచ్చే ప్రయత్నం చేశామన్నారు. పర్యావరణ కాలుష్యంతో జరుగుతున్న పరిణామాలపై తమ మూడు పార్టీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. కాలుష్యం బారినపడి దేశంలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హేతుబద్ధతలేని మైనింగ్ తవ్వకాలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. తాము మైనింగ్‌కు వ్యతిరేకం కాదన్నారు. అయితే, చట్టబద్ధమైన పద్ధతుల్లో మైనింగ్ జరగాల్సి ఉందన్నారు. ప్రజలకు తగిన పరిహారం ఇవ్వాలని, అక్రమ మైనింగ్ చేపట్టరాదన్నారు. 2013భూ సేకరణ చట్టాన్ని తూ.చ. తప్పకుండా అమలుచేయాలని, బలవంతపు భూసేకరణ తగదన్నారు.

జనసేన, వామపక్షాల కలయికతో

రాష్ట్రానికి కొత్త డైరెక్షన్: రాఘవులు

పవన్ కల్యాణ్ చొరవతో శుక్రవారం మూడు పార్టీలు సమావేశమయ్యాయని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజల్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలపై తాము ఏకాభిప్రాయానికి వచ్చినట్టు చెప్పారు. రాష్ట్ర రాజకీయ భవిష్యత్తులో మూడు పార్టీల పాత్రపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్రం పచ్చిగా మోసం చేసిందని మండిపడ్డారు. మిగతా వాగ్దానాల అమలులోనూ కేంద్రం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే తమ మూడు పార్టీలు కలిసొచ్చే శక్తులతో పోరాడుతున్నాయని చెప్పారు. దీనిపై రాబోయే కాలంలో రాజకీయ పోరాటానికి సన్నద్ధం కావాల్సి ఉందన్నారు. ఒకరు ఓడిపోతే ఇంకొకరు అని కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో నిజమైన ప్రత్యామ్నాయంగా జనసేన ముందుకొచ్చిందన్నారు. జనసేన, కమ్యూనిస్టులు కలిస్తే రాష్ట్రాన్ని ఓ కొత్త డైరక్షన్‌లో తీసుకెళ్లే అవకాశం ఉంటుందని రాఘవులు అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నేతలు పి. మధు, వై.వెంకటేశ్వరరావు, సీహెచ్. నర్సింగరావు, సీపీఐ నేతలు రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జనసేన నేతలు మనోహర్, బాలరాజు, మాదాసు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలలో గౌరవాభ్యున్నతికే డ్వాక్రా సంఘాలు



డ్వాక్రా మహిళలకే ఉంది. సమాజంలో ఆడబిడ్డలకు గౌరవం రావాలని ఈ కార్యక్రమం ప్రారంభించా. నా అక్కలు, చెల్లెళ్ళ సైన్యం ఉండగా నన్నెవరూ ఏమి చేయలేరు.

8604 కోట్లతో ఇటీవల ఒక్కో మహిళకూ 10 వేల రూపాయలు అందించాను. ఇబ్బందులున్నా అప్పులు చేసి మరీ మీకు డబ్బులిచ్చా. ఎవరి దాయదక్షిణ్యాలు లేకుండా ఉండాలని 21 వేల కోట్లు ఇప్పటి వరకూ ఇచ్చాను. రాబోయే రెండు నెలల్లో పదివేలు మీ అకౌంట్‌లలో వేస్తాను. పింఛన్ల సమయంలో మూడు చెక్కులు మీకు అందిస్తాను. ఒక చెక్కు 2,500.. రెండో చెక్కు 3,500, మూడో చెక్కు 4000కు ఇస్తాను. అన్నగా మీకు తోడుగా ఉంటూ చేయూతనిస్తాను. భవిష్యతులో మరింత సహకారం అందిస్తా. నేనిచ్చిన 20 వేలతో ఆర్థికంగా వృద్ధి చెందాలి. ఆర్థిక వ్యవస్థకు మారుపేరుగా డ్వాక్రా సంఘాలు మార్పు రావాలి. పెన్షన్ల రెట్టింపు చేసి భరోసాను ఇచ్చాము. కళ్యాణ మిత్ర, చంద్రన్న బీమా పథకాలు చాలా బాగా చేస్తున్నాం. త్వరలోనే మీకు స్మార్ట్ ఫోన్‌లు ఇస్తాను.

దశల వారీగా మహిళలందరికీ స్మార్ట్ ఫోన్‌లు అందిస్తాను. భవిష్యత్తు ప్రణాళికలపై విజన్ డాక్యుమెంట్‌లు రూపొందించాలి. గత ప్రభుత్వ హయాంలో కేవలం 200 కోట్లు మాత్రమే ఇచ్చారు. మా ప్రభుత్వం 20 వేల కోట్లు ఇచ్చింది. వెలుగు ఉద్యోగులకు అదనంగా 10 శాతం జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని, వచ్చే నెల నుంచి 30 శాతం పెంపుతో జీతాలు ఇస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడం లేదు. కేంద్రం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుంది. మరో పదేళ్ళలో దేశంలో నెంబర్ వన్‌గా ఏపీ ఉంటుంది. మానవత్వమే నా కులం, మతంగా పనిచేసున్నాను. ఒకే రోజు 94 లక్షల మందిలో చైతన్యం తీసుకురావడం ప్రపంచంలో రికార్డు. ప్రభుత్వం చేస్తున్న హేమ అభివృద్ధి పథకాలను గూర్చి ముఖ్యమంత్రి వివరించారు.

మనం చేస్తున్న పనులను అందరికీ వివరించాలని మహిళలను కోరారు. నాలుగు జిల్లాల నుంచి వచ్చిన మహిళలు బాబు నాయుడుకి జేజేలు పలుకుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి అలా సమాఖ్య అధ్యక్షురాలు, మెప్మా అధ్యక్షురాలు ముఖ్యమంత్రిని సన్మానించారు. 10 వేల కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి మహిళా సంఘాల వారికి బహూకరించారు. ఈ సభలో మంత్రులు కళా వెంకటరావు అచ్చం నాయుడు అయ్యన్నపాత్రుడు గంటా శ్రీనివాస రావు, కిడారి కిషోర్, జడ్పీ చైర్పర్సన్ లాలం భావాని, అనకాపల్లి ఎంపీ ఎం శ్రీనివాస రావు, జిల్లాలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టరు కె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రమణకుమారి నియమకంపై హర్షం

అరకులోయః కాంగ్రెస్ పార్టి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా పి.రమణకుమారిని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టి అరకులోయ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు పాచిపెంట శాంతకుమారి ఆనందంతో పొంగిపోయి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా రమణకుమారిని నియమించడం వల్ల కాంగ్రెస్ పార్టీ భారీగా బలోపేతం అవుతుంది అన్నారు. ఆమెను నియమించిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఈ ఆనంద సమావేశంలో అనంతగిరి అరకు లోయ కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు నరాజి గోవిందారావు, అకుల్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ థైక్వాండో పోటీలకు కొల్లి వెంకట లక్ష్మి



మధురవాడః ఈ నెల 28 నుంచి 31 తేదీ వరకు గుజరాత్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ థైక్వాండో పోటీలకు చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతు ఆనంద్ థైక్వండో మార్షల్ ఆర్ట్సలో శిక్షణ తీసుకొంటున్న కొల్లి వెంకట లక్ష్మి ఎంపికైంది . ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమస్థానం రావడంతో జాతీయ స్థాయీ పోటీలకు అర్హత సాధించింది , ఈ సందర్భంగా రాష్ట్ర థైక్వండో సంఘం ఉపాధ్యక్షడు బి .ఆనందరావు , హై స్కూల్ పిఈటి రాము ,కోచ్ జగదీశ్‌దితరాలు అభినందించారు .

## నేడు 170 అడుగుల త్రివర్ణ పతాకం ప్రదర్శన

భీమునిపట్నం : వై.యస్. ఆర్.సి. పి. యువజన విభాగం అండ్ విద్యార్థి విభాగం ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవాలను పురస్కారించుకొని భీమిలి జూనియర్ కాలేజీ వద్ద 170 అడుగుల త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించుచునున్నటు వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం రాష్ట కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు తెలిపారు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు వై.యస్. ఆర్.సి. పి యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆద్వర్యంలో జెండా ఊంఛా రహే హమరా అనే నమూనా వై.యస్. ఆర్.సి. పి పట్టణ అధ్యక్షులు అక్రమని.వెంకట్రావు అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం భీమిలి ఇన్చార్జ్ కొయ్య రామకృష్ణ. మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు సమావేశంలో. జిల్లా సహాయకార్యదర్శి కొంఖి.వెంకటేష్, ప్రవీణ్ రాజ్, గౌరీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డులో రావాలి జగన్ - కావాలి జగన్



కంచరపాలెంః శుక్రవారం ఉదయం 35వ వార్డు కప్పరాడ కోలని వార్డు అధ్యక్షుడు కట్టుమూరి సతీష్ ఆధ్వర్యంలో 205, 206, పోలింగ్ బూత్‌లలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని నవరత్నాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళలో ఇచ్చిన హామీలు గాలికొదిలేసి ఎన్నికల మోసపూరిత హామీలు ఇస్తున్న ఈ చంద్రబాబును నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు అధ్యక్షుడు కట్టుమూరి సతీష్, పామోటి బాబ్జీ, సేనాపతి అప్పారావు, సుకుమార్, కె. సుధాకర్, జి. కనకరాజు, స్వర్ణ మణి, కె. చిన్నా, బి. గోవింద్, కె. సుకుమార్, వి. రాంబాబు, యస్. సురేశ్, జి. కృపా, యస్.ఎ. స్వామి, సుజాత, సరోజిని, ఎల్. గణపతి, జి. రమణ మూర్తి, పి. ఉదయ్, రాఘవులు, రాయుడు శ్రీను, పి.మధు లత నాయుడు, కె.పి. రత్నాకర్, పి. సునీత, సాడి పద్మా రెడ్డి, రామలక్ష్మి, బి.ఈశ్వర రెడ్డి, నంభాళ్ల ఈశ్వర రావు, వి.శివ, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## రక్షణ రంగ పరిరక్షణ,
# పెన్షన్ సాధన కోసం పోరాడుదాం



విశాఖపట్నంః "రక్షణ రంగ పరిరక్షణ, పెన్షన్ సాధన కోసం మూడో రోజు సమ్మె జయప్రదం చేసిన రక్షణంగ కార్మిక వర్గానికి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అభినందనలు తెలియజేశారు. నెవల్ డాక్‌యార్డ్ విజయనగర్ గేట్ వద్ద శుక్రవారం అఖిలపక్ష కార్మిక సంఘాలు, యూనియన్లు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రక్షణ రంగం కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలియజేశారు. ఒకసారి ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ, ఎంపీలుగా ఎన్నికైన వారికి జీతాలు లక్షల్లో పెంచుకున్నారు, అనేక రాయితీలు పొందుతున్నారు, వారు చనిపోతే కుటుంబాలకు పెన్షన్లు పొందుతున్నారు. దేశం కోసం 40 సంవత్సరాలు జీవితాలను దారపోసె రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. రక్షణ రంగాన్ని పరిరక్షణ కోసం, పాత పెన్షన్ స్కీమును సాధించుకునే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

సభకు అధ్యక్షత వహించిన ఎన్‌సిఇయు గౌ॥అధ్యక్షుడు, డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ శ్రీరెడ్డి వెంకట్రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సమ్మె మూడో రోజు జయప్రద జరుగుతుందని చెప్పారు. ఎన్ఎడిలో ఈ రోజు 100% ఎన్‌డివిలో 85% సమ్మె జరిగినట్లు చెప్పారు. రక్షణ సంస్థలు ప్రైవేటీకరించడం అంటే దేశ భద్రతకు ముప్పు తేవడం అన్నారు. లాభాల కార్పొరేట్ సంస్థలకు. ముడుపులు పాలకుల కోసం రక్షణ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని ఉదాహరణకు వివరించారు. ఐఎన్‌సిఇయు ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రెడ్డి , ఎన్‌సిఇయు ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడో రోజు కూడా సమ్మెను జయప్రదం చేసినందకు యావత్తు రక్షణ రంగ కార్మికులకు అభినందనలు తెలియజేశారు. బి పి ఎం ఎస్ నాయకులు శ్రీ విద్యాసాగర్ సభకు వందన సమర్పణ చేశారు. ఓపిఎస్ ఇవ్వాలని, రక్షణరంగాన్ని కాపాడుకుంటామని, నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగిపోయింది. నాయకులు కార్యకర్తలు 600 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

బహిరంగ సభ అనంతరం విజయనగర్ నేవల్ డాక్‌యార్డు గేటు నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు వందలాది మంది కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు.

## విశాఖ తూర్పులో
# నిను నమ్మం బాబు

- టీడీపీ వ్యతిరేకపాలపై అవగాహన
- తూర్పు సమన్వయకర్త వంశీక్రిష్ణ శ్రీనివాస్

విశాఖపట్నంః రాజన్న రాజ్యంలో నవరత్నాల పథకాలు ప్రజలకు చేరాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని దివంగత వైఎస్సార్ కలలుగన్న ప్రభత్వం జగనన్నతోనే సాధ్యమవుతుందని వైఎస్సార్సీపీ విశాఖ తూర్పు నియోజవకర్గ సమన్వయకర్త వంశీక్రిష్ణ శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలోని ఆరిలోవ శ్రీకాంతనగర్ లేఔట్, బృందవనం కాలనీలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం నిర్వహించి టీడీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానంపై ప్రజలకు అవగాహనక కల్పించారు. అదే విధంగా నవరత్నాల ద్వారా ప్రజలకు ఎలాంటి మేలు కలుగుతుందో కూడా గడప గడపకీ నవరత్నాల పోస్టర్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంశీక్రిష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో చంద్రబాబు, నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలను పూర్తిగా గాలికొదిలేశారని ఆరోపించారు. ఎప్పుడు ఏ కార్యక్రమం నిర్వహించినా స్థానిక ఎమ్మెల్యే తమను పట్టించుకోలేదనే ఫిర్యాదులు తప్పా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చెప్పకపోవడం టీడీపీ ప్రభుత్వ పనితీరుకి నిదర్శనమన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ దఫా తనకి ఒక్క అవకాశం ఇస్తే జీవితాంతం ప్రజలకు సేవచేసి రుణం తీర్చుకుంటానని వంశీ కోరారు.

అంతకుముందు నిను నమ్మం బాబు కార్యక్రమం నిర్వహించి చంద్రబాబు ఐదేళ్ల కాలంలో ప్రజలను ఏవిధంగ నమ్మించి మోసం చేశారో ప్రజలకి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయి బ్రహ్మణలు సమాజంలో కీలకం



విశాఖపట్నం : ఇందు సాంప్రదాయంలో నాయి బ్రహ్మణలకు ప్రత్యేక స్థానం ఉందని ముఖ్యంగా ప్రతి శుభకార్యంలోను నాయ బ్రహ్మణలను గౌరవించడం జరుగుతుందని మారుతున్న కాలానికి అనుగునుంగా నాయి బ్రహ్మణలు అవకాశాలను అందుకొని ఎదగాలని గీతం విద్యాసంస్థల అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. స్థానిక పౌర గ్రంధాలయంలో నాయిబ్రహ్మణ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు ప్రత్యేక కార్పోరేషన్లను ఏర్పాటు చేసిందని ఎంబిసి కార్పోరేషన్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రుణ సౌకర్యంను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నాయి బ్రహ్మణ సంఘం కేలండర్‌ను శ్రీభరత్ ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహిస్తున్న జయహొ బి.సి.సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బి.సి.లలో వెనక బడిన కులాల వారికి రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా వారి సామాజిక ఆర్ధిక అభివృద్ది జరిగే అవకాశం ఉందని ఆదిశగా ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్రప్రదాన కార్యదర్శి నరవ పైడిరాజు, దేవగుప్త రమేష్, కె. వెంకటరావు, ఎ. కృష్ణ, జి. సురేష్‌కుమార్, సిహెచ్ అప్పలరాజు, జి. సన్యాసిరావు, ఎ. సుబ్బారావు, కె. గణపతి, ఎ. జగదీష్, రవికుమార్, కార్యకర్తలు ఎమ్.శ్రీభరత్‌ను ఘనంగా సన్మానించారు.



## ఏయూవీసీ నాగేశ్వర రావుకు
# కల్నల్ హోదా ప్రదానం

### ప్రదానం చేసిన ఎన్‌సిసి డిడిజి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వర రావుకు ఎన్‌సిసి హానరరీ కల్నల్ హోదా లభించింది. శుక్రవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సిసి డిడిజి ఎన్.ఎన్ రెడ్డి కల్నల్ హోదాను వీసీ నాగేశ్వర రావుకు ప్రదానం చేశారు. అనంతరం ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ తాను కల్నల్ హోదాను సాధించడం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి లభించిన గౌరవమన్నారు. త్రివిధ దళాలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం భాగంగా మారిందన్నారు. రక్షణ రంగాలలో పనిచేయాలనే తన ఆకాంక్ష ఈ విధంగా నెరవేరిందన్నారు. 1975-78 సంవత్సరాలలో తాను ఎన్‌సిసి క్యాడెట్‌గా పనిచేసి సి సర్టిఫికేట్‌ను సైతం సాధించడం జరిగిందన్నారు. తాను ఎస్ఎస్‌సి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి రక్షణ రంగాలలో పనిచేయాలని ఆకాంక్షించానన్నారు. ఎస్ఎస్‌బిలో విజయం సాధించి సెకండ్ లెఫ్టినెంట్‌గా ఎంపికైనా కొన్ని కారణాల వలన తాను వెళ్లలేకపోయానన్నారు. ఏయూ రక్షణ రంగాలకు విద్యను అందించే కేంద్రంగా నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు.

ముందుగా ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ఎన్‌సిసి దుస్తులలో ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి వేదికపైకి చేరుకున్నారు. ఎన్‌సిసి అధికారులు కాలర్ ర్యాంక్ బ్యాచ్, క్యాప్‌ను వీసీ నాగేశ్వర రావుకు ప్రదానం చేశారు. ఇకపై వర్సిటీ ఎన్‌సిసికి కల్నల్ కమాండెంట్‌గా వ్యవహరిస్తారు. అనంతరం రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రసాదరావు మాట్లాడుతూ ఎన్‌సిసి దేశానికి ప్రతిష్టాత్మకమన్నారు. దేశ రక్షణ సిబ్బందిని మరింత నిపుణులుగా తయారు చేసే బాధ్యతను ఏయూ సమర్ధవంతంగా నిర్వహిస్తోందన్నారు. రక్షణ రంగాలలో పరిశోధనరంగంలో కలసిపనిచేస్తామన్నారు.

ఎన్‌సిసి డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎన్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న రంగంలో నాయకత్వ లక్షణాలతో ఉన్నతంగా ఎదగాలన్నారు. ఇటువంటి వ్యక్తులు దేశానికి అవసరమన్నారు. దేశ రక్షణకు ఆయుధాలే ప్రధానం కాదని, మేధస్సు ఎంతో కీలకమన్నారు. వీసీ నాగేశ్వర రావు నేటి యువతకు మార్గదర్శకులుగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ వి.వి.ఎస్ రాజు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు తదితరులు ప్రసంగించారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, వీసీ సతీమణి విజయకుమారి, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ మోహన రావు, టి.వినోద రావు, ఎస్.సుమిత్ర, డి.గౌరీశంకర్, పాలక మండలి సభ్యులు ఆచార్య సురేష్ చిట్టినేని, జి.శశిభూషణ రావు, రక్షణరంగాల విద్యవిభాగం సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్, వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఎన్‌సిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నోటి కేన్సర్, శస్త్రచికత్సలలో దంతవైద్యుల కీలక భూమిక

### గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర ప్రసాద్

సాగర్‌నగర్ : రహదారి ఇతరత్రా ప్రమాదాలలో మొహనికి సంబంధించి శస్త్రచికిత్సలు అవసరం అయిన సందర్భంలో, గ్రహణం మొర్రి వంటి వైకల్యాలను సరిచేయడంలో ఓరల్-మేక్సిల్లో ఫేసియల్ శస్త్ర నిపుణులు కీలక పాత్ర పోషిస్తున్నారని గీతం దంత వైద్య కళశాల, ఆస్పత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధర ప్రసాద్ పేర్కొన్నారు.ఓరల్ మరియు మాక్సిల్లా ఫేసియల్ సర్జిన్స్ ఆఫ్ ఇండియా స్వర్ణోత్సవాల సందర్భంగా గీతం దంత కళాశాల ఆస్పత్రిలోని సంబంధత విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన శుక్రవారం తేది: 25-1-2019న ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు. గీతం దంత వైద్యకళాశాల-అస్పత్రి 2001 సంవత్సరంలో ప్రారంభం అయిన తరువాత క్రమేపి 8 స్పెషాలిటీ విభాగాలకు పి.జి. కోర్సులతో విస్తరించిందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు నోటికేన్సర్, వివిధ ముఖ సంభంధమైన శస్త్ర చికిత్సలకు గీతం దంత వైద్య కళాశాల-ఆస్పత్రిని సంప్రదిస్తున్నారని పేర్కొన్నారు.

# అంతర్గత రహదారులకు శంకుస్థాపన



మధురవాడః మహా విశాఖ నాల్గో వార్డ్ పరిధిలో లక్ష్మివాని పాలెం గ్రామం ఎస్.సి కాలనీలో శుక్రవారం 39 .50 లక్షల విలువైన సీసీ రోడ్లు ,సీసీ కాలువలకు మరియు బక్కన్నపాలెం ఎస్ .సి కాలనీలో 36 లక్షల విలువైన సీసీ రోడ్లు ,సీసీ కాలువలకు భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు శంకుస్థాపన చేసారు , అనంతరం విజయబాబు మాట్లాడుతు అభివృద్ధి ఒక్క టీడీపీ పాలనలోనే జరిగిందని మరో రొండు మూడు నెలల్లో వార్డ్‌లోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు ,సీసీ కాలువలు పూర్తిచేస్తామని తెలిపారు . ఈ కార్యక్రంలో గొల్లంగి ఆనందబాబు , దాసరి శ్రీను ,పాతిన ప్రసాద్ ,బోయి రమాదేవి తదితర నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రసాద్ సీడ్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి

కాకినాడ : ప్రసాద్ సీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (పశ్చిమ గోదావరి జిల్లా) ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఉపాధి కల్పన అధికారిణి వసంత లక్ష్మి తెలిపారు. శుక్రవారం జిల్లా ఉపాధి కార్యలయంలో జరిగిన ఇంటర్వ్యూలలో అధిక మొత్తంలో నిరుద్యోలు హాజరయ్యారు. వీరిని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ప్రసాద్ సీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజర్ కె బివి.శివకుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వతరగతి, ఐటిఐ,డిగ్రీ చదువుకున్న నిరుద్యోగ యువకులకు తమ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న మన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

కోచ్‌లలో బయో-టాయ్‌లెట్స్ వార్షిక నిర్వహణ మరియు ఆపరేషన్ కాంట్రాక్టు (AMOC)

ప్రకటన నెం. eT-SrDME-WAT-95-2019

పని పేరు: విశాఖపట్నం డివిజన్‌లో విశాఖపట్నం కోచింగ్ డిపో (ఫేజ్-I) కోచ్‌లలో బయో-టాయ్‌లెట్స్ (DRDE టైపు) 03 సంవత్సరాల కాలంనకు వార్షిక నిర్వహణ మరియు ఆపరేషన్ కాంట్రాక్టు (AMOC).

పని విలువ సుమారు: ₹ 3,59,27,273/-, బయానా: ₹ 3,29,600/-. టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-, పని పూర్తి చేయు కాలం: 36 (ముప్పై ఆరు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 15.02.2019న 1530 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు/ వాల్తేరు

PR-436/J/18-19


# వైకాపా ఎస్ సి విభాగం సమావేశం

సీతమ్మదార లో గల వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గంలో గల అన్ని వార్డుల యస్.సి.సెల్ అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంనకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెయ్యి వెంకటరమణ, కట్టుమూరి సతీష్ , వై.సిద్దార్థ రాజు,కె.చిన్నా, పద్మ శేఖర్, మరియు నియోజకవర్గ పరిధిలోని గల వార్డు యస్.సి.సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## అధ్యక్షుని దౌర్జన్యం

లాటిన్ అమెరికా దేశమైన వెనెజులా సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకున్నది. దేశాధ్యక్షుడు మదురోను కూలదోయడానికి అమెరికా బహిరంగంగా ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్ష నాయకుడు జువాన్ గాయిడో తనకు తానే దేశాధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. తాను తాత్కాలిక అధ్యక్షుడినేనని, వెంటనే నిష్పక్షపాత ఎన్నికలు జరుపుతానని ప్రకటించినప్పటికీ, అక్కడి ప్రభుత్వాన్ని కూలదోయడానికి అమెరికా పన్నిన ఎత్తుగడలో ఇదొక భాగమని స్పష్టమవుతూనే ఉన్నది. గాయిడో అధ్యక్షుడిగా ప్రకటించుకున్న వెంటనే అమెరికా అతడికి మద్దతు తెలిపింది. సైన్యం తిరుగుబాటు చేసి కొత్త అధ్యక్షుడిగా ప్రకటించుకున్న గాయిడోకు మద్దతు ఇవ్వాలని అమెరికా పిలుపు ఇచ్చింది. కెనెడా యూరప్ దేశాలు, లాటిన్ అమెరికాలోని అమెరికా అనుకూల ప్రభుత్వాలు కూడా గాయిడోకు మద్దతు ప్రకటించాయి. మరోవైపు అదే ప్రాంతంలోని క్యూబా, మెక్సికో, బొలివియా వెనెజులా నాయకులు మదురోకు మద్దతు ప్రకటించారు. రష్యా, టర్కీ కూడా అమెరికా చర్యలను తీవ్రంగా ఖండించాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో జరిగినట్టుగా ప్రపంచమంతా రెండు శిబిరాలుగా చీలినట్టయింది. మదురో ప్రభుత్వాన్ని కూలదోయాలని పిలుపు ఇచ్చిన అమెరికా వెనెజులాపై మరిన్ని ఆంక్షలు విధిస్తూ, దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నది. అవసరమైతే సైనిక జోక్యం కూడా చేసుకుంటామని ట్రంప్ ప్రకటించాడు. సైనిక జోక్యం చేసుకుంటే, మరింత సంక్షోభం తప్పదని రష్యా హెచ్చరించింది. మదురో ప్రభు త్వం అమెరికాతో దౌత్య సంబంధాలు తెగదెంపులు చేసుకున్నట్టు ప్రకటించింది. ఐరాస ఎప్పటి మాదిరిగానే శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలంటూ నామమాత్రపు ప్రకటనలు చేస్తున్నది. వెనెజులా ఒకప్పుడు బాగా బతికిన దేశమే. చమురు, బంగారం ఎగుమతుల వల్ల వచ్చిన ఆదాయంతో ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ను అమలుచేసేది. దేశనాయకుడు హ్యూగో చావెజ్ 2013లో మరణించడంతో ఆయన స్థానంలో మదురో అధికారం చేపట్టారు. ఈలోగా చమురు ధరలు తగ్గి ఆర్థిక ఇక్కట్లు మొదలయ్యాయి. అమెరికా కూడా వెనెజులాపై అనేక ఆంక్షలు విధించింది. దేశంలోని బహుళజాతి సంస్థలు దేశాన్ని అస్థిరపరుచడంలో ప్రధాన పాత్ర పోషించాయనే ఆరోపణ కూడా ఉన్నది. ఎగుమతులు దెబ్బతినడంతో, ఆహారం, మం దుల కొరత ఏర్పడ్డది. ద్రవ్యోల్బణం భారీగా పెరిగిపోయింది. కరెన్సీకి విలువ లేకుండా పోయింది. ఒకవైపు దేశంలో అశాంతిని సృష్టించిన అమెరికా మరోవైపు ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం మొదలుపెట్టింది. సైన్యాన్ని కూడా రెచ్చగొట్టింది. కానీ సైన్యం పూర్తిగా మదురోకు మద్దతుగా నిలబడ్డది. 2018 ఎన్నికలను ప్రతిపక్షం బహిష్కరించింది. ఎట్లాగూ ఓడిపోతామని తెలిసినందువల్లనే ప్రతిపక్షం ఎన్నికలను బహిష్కరించిందనేది మదురో ఆరోపణ. కానీ అమెరికా, యూరప్ దేశాలు ఎన్నికలు సక్రమంగా జరుగలేదని, మదురో ఎన్నికకు విశ్వసనీయత లేదని అంటున్నాయి. పార్లమెంట్‌లో మాత్రం ప్రతిపక్షాల మెజార్టీ ఉన్నది. కానీ న్యాయస్థానం మదురోకు మద్దతుగా వ్యవహరిస్తూ, చట్టసభను రద్దుచేసి కొత్తగా రాజ్యాంగసభను ఏర్పాటుచేసింది. ఇందులో మదురో మద్దతుదారులే ఎక్కువగా ఉన్నారు. చట్టసభలో ప్రతిపక్షాలు మెజార్టీ సాధించినప్పుడు, ఉభయ పక్షాలు కలిసి దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కిస్తే బాగుండేది. కానీ బయటి దేశాల మద్దతు గల ప్రతిపక్షాలు దేశాధ్యక్షుడితో ఘర్షణకు దిగాయి. మరోవైపు ఇతరదేశాల జోక్యం వల్ల పరిస్థితి విషమించింది. వెనెజులా సంక్షోభంలో ఉన్న మాట నిజమే. ఆర్థిక సంక్షోభం తీవ్రమైన రాజకీయ, సామాజిక సంక్షోభానికి దారితీసింది. మహామాంద్యంలో ఉన్నప్పుడు అమెరికా, సోవియెట్ యూనియన్ కుప్పకూలినప్పుడు రష్యా కూడా ఇంతటి సంక్షోభంలో లేవు. దాదాపు 30 లక్షల మంది తినడానికి తిండి లేక దేశం విడిచి వలసపోయారని అంచనా. భారీగా నిరసన ప్రదర్శనలు సాగుతున్నాయి. అయితే ప్రభుత్వ వైఫల్యం పట్ల అసంతృప్తిగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాల మీద కూడా ప్రజలకు సానుభూతి లేదు. ప్రతిపక్షాలన్ని కలిసి కూడా తగిన ప్రత్యామ్నాయాన్ని అందించలేకపోతున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో, లాటిన్ అమెరికాలో భూమి పుత్రులు, వామపక్షశక్తులు అధికారాన్ని చేజిక్కించుకోవడం, అమెరికా ఆ ప్రాంత ప్రభుత్వాలను కూలదోయడం కథకథలుగా విన్నాం. కానీ అమెరికా ఇంకా అహంకారపూరిత వైఖరిని వదులుకోలేదు. లాటిన్ అమెరికా దేశాలను అస్థిరత్వం పాలు చేసి అక్కడి ప్రజలు బతకలేక వలస పోయే దుస్థితిని అనేక రూపాల్లో సృష్టిస్తున్నది.

# భాగస్వామ్య, సమసమాజ లక్ష్య, రాజ్యాంగ అమలుకు ప్రతీక గణతంత్ర దినోత్సవం

( మొదటి పేజీ తరువాయి )

ప్రపంచం ఆనందాన్ని పంచుకోవాల్సిన రోజు. గాంధీజీ జయంతిని నిర్వహించుకున్న కొద్ది వారాల వ్యవధిలోనే, నవంబర్ 26న, మనం రాజ్యాంగాన్ని ఆమోదించిన 70వ వార్షికోత్సవాన్ని కూడా నిర్వహించుకోబోతున్నాం. విజ్ఞానాన్ని అందిచే మరియు విస్తృత ప్రభావాన్ని చెప్పే ఈ గ్రంథమే మన గణతంత్రానికి పునాది వేసింది. సైద్ధాంతిక నిబద్ధత మరియు దేశభక్తి కలిగిన స్త్రీలు, పురుషులు సభ్యులుగా ఉన్న రాజ్యాంగ పరిషత్తు శ్రమ ఫలితం అది. ప్రత్యేకించి రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షుడుగా పని చేసిన బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ పోషించిన పాత్రను మనందరం ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలి. ఆయన గౌరవార్థం, రాజ్యాంగం గౌరవార్థం భారతీయులు ఈ ఏడాది కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని ఒక సముచితమైన రీతిలో జరుపుకోనున్నారు.

భారత స్వాతంత్ర్యాన్ని తీర్చిదిద్దిన విలువలే, మన గణతంత్రానికి ఒక రూపాన్ని ఇస్తున్నటువంటి విలువలుగా ఉన్నాయి. మన ప్రజాస్వామ్యంలో, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలే - భారత ప్రజల ఆధిపత్యాన్ని పరిరక్షించే విలువలు. ఈ ఏడాది భారత పౌరులు - మనలో ప్రతీ ఒక్కరూ - మరో బాధ్యత కూడా నిర్వర్తించాల్సి ఉంది. అదే- సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి, 17వ లోక్ సభను ఎన్నుకునే బాధ్యత. మన ప్రజాస్వామ్యం ఆదర్శాలు, ఆలోచనలు పూర్తి స్థాయిలో ఆచరణలోకి వస్తాయి. ప్రతీ ఐదు సంవత్సరాలకు వలెనే మరోసారి మనందరం మన తీర్పును ప్రకటించి తలరాతలు రాయబోతున్నాం. ఈ ఏడాది ఎన్నికలు 21వ శతాబ్దిలో జన్మించిన వారికి మొదటి ఎన్నికలు. వారు కూడా కొత్త లోక్ సభను ఎన్నుకోవడంలో తమ వంతు పాత్రను పోషించనున్నారు.

ఎన్నిక అంటే కేవలం రాజకీయ కసరత్తు కాదు. ఎన్నిక అనేది మన తెలివితేటలు, కార్యాచరణను ఉమ్మడిగా వెలికి తీసే సమయం. భాగస్వామ్య, సమసమాజ లక్ష్యాలు, ఆకాంక్షల పునరుజ్జీవానికి, పునరుద్ఘాటనకు అది ప్రాతినిథ్యం వహిస్తుంది. దేశప్రజలు, భారత గణతంత్రం ఉమ్మడి ఆకాంక్షలకు దర్పణం అది. ఓటింగు ఒక పవిత్ర బాధ్యత అని అది ఉద్ఘాటిస్తుంది. దయచేసి ఈ బాధ్యత ను నిర్వర్తించండి. ఓటరు ఎవరిని ఎన్నుకుంటారన్నది అతని యొక్క లేదా ఆమె యొక్క నిర్ణయాధికారమే. అర్హులైన ఓటర్లందరూ బయటకు వచ్చి ఓటేయండి అని మాత్రమే నా అభ్యర్థన. మన దేశం ఒక కీలక దశలో ఉంది. కొన్ని కోణాల్లో 1940 దశాబ్ది చివరి కాలం, 1950 దశాబ్ది మొదటి కాలం అంతటి కీలకమైన,నిర్మాణాత్మక సమయం ఇది. ఈ సందర్భంగా మన చర్యలు, మనం తీసుకునే నిర్ణయాలు 21వ శతాబ్ది మిగిలిన భాగాన్ని తీర్చి దిద్దేవిగా ఉంటాయి. ఇది ఒక తరానికి ఒక సారి మాత్రమే వచ్చే సందర్భం కాదు, ఒక శతాబ్దికి ఒక్క సారే వచ్చే సమయం.

ప్రజల ఆకాంక్షల సాధనకు, అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణానికి చేసే ప్రయాణంలో ఈ ఎన్నిక ఒక మైలు రాయి మాత్రమే. మనకు గుర్తున్నంత వరకు దుర్భర దారిద్ర్యాన్ని రూపుమాపే ప్రయత్నం తొలిసారిగా జరుగుతున్న దశలో దేశం ఉంది. సార్వజనీన, సమానత్వ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ప్రారంభదశలో ఉంది. సమాజంలో అధిక సంఖ్యాకులైన ప్రజలకు అందుబాటు ధరల్లో ఔషధాలు, వైద్య పరికరాలు, క ృత్రిమ అవయవాలు లభిస్తున్న సమయం ఇది. గతంలో కన్నా అధిక సంఖ్యలో భారతీయులకు ఆధునిక పారిశుధ్య వసతులు, విద్యుత్ సౌకర్యం గల చక్కని ఇల్లు అందుబాటులోకి వచ్చిన తరుణం ఇది.

సంధానం - నౌకాశ్రయాలు, అంతర్గత జలమార్గాలు, ఆధునీకరించిన రైల్వేలు, కొత్త మెట్రో సర్వీసులు, జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులు, దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా తక్కువ ధరల్లో విమానయానం, ప్రత్యేకించి మొబైల్ ఫోన్లు, సమాచార రాశి లభ్యత - మనందరినీ ఇంతకు ముందెన్నడూ లేనంత స్థాయిలో ఒక్కటిగా చేసింది. భారతదేశం సమైక్యం గాను, సమగ్రం గాను ఉంటూ వస్తోంది. ఇప్పుడు ఇది నెట్ వర్క్ సదుపాయాన్ని కూడా కలిగి ఉంటోంది.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు, కొత్త కాంతులు విరజిమ్ముతున్న జ్ఞానజ్యోతి మన రైతులను సాధికారం చేసి మన సైనికులకు కొత్త పరికరాలు అందిస్తున్నాయి. సాంప్రదాయికంగా నిరాదరణకు గురైన పౌరులను సాధికారం చేస్తూ మన కుటుంబాల్లోని బాలబాలికలను విద్యావంతులను చేస్తున్నాయి. అసమానమైన ఔత్సాహిక శక్తి, త్వరితగతిన విస్తరిస్తున్న స్టార్టప్ సంస్కృతి మన యువతరాన్ని నిర్మిస్తున్నాయి. యావత్తు ప్రపంచం యొక్క దృష్టి భారతదేశం పైన ప్రసరించడంతో పాటు, యావత్ ప్రపంచం భారత్‌ను ప్రశంసిస్తోంది.

దేశవ్యాప్తంగా నేను చేస్తున్న ప్రయాణాల్లోను, సమాజంలోని విభిన్న వర్గాలతో నేను మాట్లాడుతున్న సమయంలోను ఈ ప్రయత్నాల పట్ల, అసాధారణమైన పురోగతి పట్ల ప్రశంసా భావాన్ని నేను గమనించాను. తరతరాలుగా కొరత ఆర్థిక వ్యవస్థలెన్నింటినో దాటుకుంటూ వచ్చి నేటికీ సజీవంగా ఉన్న సీనియర్ తరాల వారిలో ఈ ప్రశంసా భావం మరింత ఎక్కువగా ఉంది. ఒక రంగం తర్వాత మరో రంగం, ఒక వస్తువు తర్వాత మరో వస్తువుగా మనం కష్టాన్ని అందుబాటుగా మార్చుకున్నాం. ఒక్కో అడుగు, ఒక్కో ఏడాదిగా మనం దీన్ని సాధించాం. ఆహార ధాన్యాలే కావచ్చు లేదా ఎల్‌పిజి సిలిండర్లే కావచ్చు, టెలిఫోన్ కనెక్షన్లే కావచ్చు లేదా పాస్ పోర్టులు పొందే సామర్థ్యమే కావచ్చు మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. చాలా అంశాలలో సాంకేతిక విజ్ఞానం మరింత అధిక శక్తిని అందించింది. అన్ని అంశాల్లోను సమ్మిళితత్వం అనేది ఒక నైతిక శక్తిగా నిలిచింది.

మన సమ్మిళితత్వం యొక్క స్ఫూర్తికి - అందిరికీ అందుబాటు, అవకాశం విస్తరణ, మన సొంతం అనుకునే వారిని అక్కున చేర్చుకోవడం వంటివి - జోహారు చెప్పకుండా భారత అభివ ృద్ధి భావన పరిపూర్ణం కాదు. ఈ దేశం మనలో ప్రతి ఒక్కరిదీ, మనందరిదీ - ప్రతి ఒక్క వర్గం, ప్రతి ఒక్క జాతి, ప్రతి ఒక్క ప్రాంతం, ప్రతి ఒక్క గుర్తింపు గల వారికి - చెందినదీ. అది ప్రతి ఒక్క పౌరునికీ, ప్రతి ఒక్క వ్యక్తికీ చెందుతుంది. భారతదేశానికి బహుముఖీనతే అతి పెద్ద బలం. ప్రపంచానికి ఒక అత్యంత ఘనమైన ఉదాహరణ. "భారత నమూనా" భిన్నత్వం, ప్రజాస్వామ్యం, అభివృద్ధి అనే మూడు కాళ్లపై నిలబడి ఉంది. ఒక దాని కన్నా ఒకటి ఎక్కువ అని ఎంచుకునే అవకాశం లేదు. మూడూ మనకి కావాలి. మూడింటిని మనం కలిగి ఉంటాం.

మన గణతంత్రం ఎంతో దూరం ప్రయాణించింది. మనని ఇంత ముందుకు నడిపించిన ముందు తరాలన్నింటినీ మనం ప్రశంసించాలి. అయిన పరిపూర్ణతకు ఇంకా మన ప్రయాణం దూరంగానే ఉంది. ఇంకా చేరుకోవాల్సిన తీరాలెన్నో ఉన్నాయి. ఇంకా నింపాల్సిన లోతులెన్నో ఉన్నాయి, ఇంకా తుడవాల్సిన కన్నీరు ఉంది. సాధన, విజయం అనే కొలబద్దను పరిమాణం-ప్రమాణం అక్షరాస్య సమాజం-మేథోసమాజంగా మార్చుకోవలసిన అవసరం ఉంది. అలాగే అందరికీ స్థానం కల్పించిన జాతి నుంచి అన్ని వర్గాలను ఒక కుటుంబంగా మార్చగల, ప్రోత్సహించగల సమాజంగాను, ప్రతీ ఒక్కరిలోని ప్రత్యేకతలను సామర్థ్యాలుగాను తీర్చి దిద్దాల్సి ఉంది. మన కుమారులు, కుమార్తెలను ఈ బాటలోనే నడిపించాలి.

"ఇండియా ఆఫ్ మై డ్రీమ్స్" (నా కలల్లో భారతదేశం) అనే గ్రంథంలో మహాత్మా గాంధీ నిరుపేదలు కూడా "సమర్థవంతంగా వాక్కు" వినిపించగల, "అగ్రశ్రేణి సమాజం, తక్కువ శ్రేణి సమాజం" అనే తేడాలు లేని, "ప్రతీ ఒక్క వర్గం చక్కని సామరస్యంతో జీవనం" సాగించగల, "పురుషులతో పాటుగా మహిళలు కూడా సమాన హక్కులు ఆస్వాదించగల" భారతదేశం ఆవిష్కారం కావాలన్న ఆకాంక్షను ప్రకటించారు. మనం నిర్మించుకుంటున్న భారత్‌కు ఈ ఆదర్శాలు నిరంతరం గుర్తుకు వస్తూ ఉండాలి. పేద కుటుంబాల్లోని ప్రతిభావంతులైన పిల్లలకు ప్రత్యేక సదుపాయాల కల్పనకు వీలు కల్పిస్తూ ఇటీవల చేసిన రాజ్యాంగ సవరణ మన కలలకు, గాంధీజీ స్వప్నాలకు దీటైన భారత నిర్మాణంలో మరో ముందగుడు అన్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.

మానవుల అనుభవాలన్నీ భాగస్వామ్యాల పైనే నిర్మాణం అయ్యాయి. ఇంటిలోని భాగస్వామ్యం కుటుంబాన్ని నిర్మిస్తుంది. కార్యస్థలంలోని భాగస్వామ్యం ఒక వ్యాపారాన్ని నిర్మిస్తుంది. భిన్న వర్గాల మధ్య భాగస్వామ్యం ఒక సమాజాన్ని నిర్మిస్తుంది. ప్రజలు, ప్రభుత్వం మధ్య భాగస్వామ్యం ఒక జాతిని నిర్మిస్తుంది. దేశాల మధ్య భాగస్వామ్యం ఒక మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తుంది.

అలా భాగస్వామ్యాలే ఒక దారంగా కుటుంబాన్ని, జాతిని, ప్రపంచాన్ని అల్లుతాయి. చివరికి ప్రపంచం అంతా ఒకే కుటుంబం అనే భావనకు - "వసుధైక కుటుంబమ్" - అనే భావనకు అది దారి తీస్తుంది.

# సమకవియం

## గణతంత్ర 'మహా' మంత్రం!

తూరుపు తెల్లారింది  
వెలుతురు దూసుకొచ్చింది  
దేశం స్వేచ్ఛా పతంగమయ్యింది  
పరిగెత్తే తురంగమయ్యింది!  
'మహా'తరంగమయ్యింది!!  
ఆనందం సంరంభం...  
భారతమాత సొంతయ్యింది!  
భారతీయుల వంతెయ్యింది!!  
ఓ గమ్యం కోసం... ఓ లక్ష్యం కోసం...  
స్థితి కోసం గతికోసం...  
ప్రత్యేక ఆకృతి కోసం...  
మనల్ని మనమే నియంత్రించుకునే  
మన దారుల్ని మనమే నిర్దేశించుకునే  
ద్వారాలు తెరుచుకున్నాయి!!  
ఓ 'మహాభాష్యం సాకారమయ్యింది!  
రాజ్యాంగం వెలసింది!!  
'రాజ్యాంగమై" నిలిచింది!!!  
అది... మంత్రమయ్యింది  
మహామంత్ర మయ్యింది!  
గణతంత్ర దినోత్సవమయ్యింది!!!  
ఎర్రకోట బురుజులపై...  
గణతంత్రం మంత్రమై మ్రోగుతోంది!  
'మహామంత్రమై మార్మోగుతోంది!!

... కవితా రచన  
"బహుముఖ ప్రజ్ఞాప్రపూర్ణ"  
రమాప్రసాద్ ఆదిభట్ల  
సెల్ నెం: 9348006669

# పంచాంగం


మాసం : పుష్య; తిథి : షష్టి రా.10.39; హస్త రా.9.16; ఉ.శే.వ.7.56వ తె.వ.4.58ల 6.31.

శనివారం 26 -01 -2019

**మేషం** : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిధునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరు త్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగిం చవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రా క్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. **మకరం** :ఉపాధ్యా యులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. **కుంభం** :గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్ద మొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి.షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004



విశాఖ విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం అనకాపల్లి ఎమ్మెల్యే పీలాగోవిందసత్యనారాయణ, విశాఖఅర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో జాతీయ ఓటర్ల దినోత్సవం



అచ్యుతాపురం : 18 సంవత్సరాలు నిండిన యువతి, యువ కులు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని తహశీల్దార్ కె కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులచే నిర్వహించిన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవా లన్నారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారంగా ఏర్పడి విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు విజయలక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కృష్ణనంద్,, విఆర్ఓలు హరిబాబు, హేమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న డిఐజి పాలరాజు దంపతులు



సింహాచలం : సింహగిరి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం నాడు డి ఐ జి పాలరాజు గారు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా బేడా ప్రదిక్షణ కప్పస్థంబ ఆలింగనం అనంతరం అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్నవీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ స్వామివారి చిత్రపటం ప్రసాదములు వారికి అందజేశారు.

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

## రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎం.వి.వి.ప్రసాదు





కొయ్యూరు : మండలంలో కాకరపాడు గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎంవివిఎస్ ప్రసాదు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పాటు చేసిన ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకొని గ్రామంలో ఓటుహక్కు కోసం తెలియని వారికి తెలియజెప్పాలని కోరారు. 18 సం॥లు నిండిన ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతాలకు అనుగుణంగా రాజ్యాంగకర్త బి.ఆర్.అంబేద్కర్ ప్రవేశపెట్టిన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కోసం తెలియని వారికి తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.కె.రెహమాన్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులకు దుశ్శాలువతో సన్మానించారు.

# మధురవాడలో జాతీయ ఓటర్ల దినోత్సవం



మధురవాడ : జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం చంద్రంపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు ,ముఖ్యఅథితిగా పాల్గొన్న ఏఇఆర్ఓ సురేష్‌కుమార్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు అనంతరం మాట్లాడుతూ పద్దెనిమిది ఏళ్ళ దాటినా ప్రతీఒక్కరు తప్పకుండ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని అదేవిదంగా ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. వందశాతం పోలింగ్ లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని అందరు విధిగా పోలింగ్లో పాల్గొంటేనే దేశం అభివృద్ధి జరుగుతుందని హితవుపలికారు. ఈ కార్యక్రంలో ప్రధానఉపాధ్యాయాలు ఎం.రాజబాబు, ఏ.జయప్రద, బిఎల్ఓలు కె..పోలినాయుడు, కుమారస్వామి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

## - కళాకారులను సన్మానించిన ఎమ్మెల్యే



చోడవరం : స్థానిక స్వయం భూ విఘ్నేశ్వర స్వామి ఆవరణలో శుక్రవారం నిర్వహించిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలకు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాచీన కళలకు ఆరాధ్యుడు త్యాగయ్య అని అన్నారు. సాంప్రదాయ కళలు అంతరించిపోతున్న తరుణంలో నేటి యువతను మేల్కొల్పేందుకు ఇటువంటి సంగీత కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలన్నారు. ప్రాచీన కళలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నాలు అని తెలియజేసారు. ఈ సందర్భంగా కొందరు కళాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చిరు సత్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ.ఒ. సత్యనారాయణ, ఆలయ ఛైర్మను చేకూరి రాజు, బాల గణపతి సంఘం సభ్యులు ఎస్వీ మధు, కొడమంచిలి గణేష్, వి.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## 24కోట్ల 18 లక్షల నిధులతో

# అభివృద్ధికి టెండర్లు ఖరారు: కౌన్సిల్ తీర్మానం



విజయనగరం : 24కోట్ల 18 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లను కౌన్సిల్ ఆమోదించింది. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు వారి వార్డు పరిధిలో సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకుని వచ్చారు. శుక్రవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే ధ్యేయంగా అధికారులు, కౌన్సిలర్లు పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా 85 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతీ వార్డుకు అదనంగా మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో చేపట్టబోయే పనులను వేగంగా ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈనెల చివరివారంలో పనులను ప్రారంభిస్తామన్నారు. ఎన్నికల కోడ్ అడ్డంకి కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ కమిషన్ టి.వేణుగోపాల్ మాట్లాడుతూ పనులను వేగవంతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరగా పూర్తిచేసి, కొత్తగా మంజూరైన పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, సిటీప్లానింగ్ అధికారి హరిదాసు, ఎంఇ మత్స్యరాజు, డిఇ వంశీ, ఎంహెచ్ఓ డా.దీపక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

విజయనగరం : వాగ్గేయకారుడు సద్గురు శ్రీత్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు శుక్రవారం స్థానిక శంకరమఠంలో వైభవంగా జరిగాయి. ఫ్రెండ్స్ ఫస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి చిత్రపటంతో తిరువీధి జరిగింది. అనంతరం పూజలు, పంచరత్నాకీర్తనలు సంస్థ కార్యదర్శి , కళాకారుడు మండపాక రవి సారధ్యంలో గాత్ర, వాయిద్య కళాకారులు గానం చేశారు. పట్టణంలో కళాకారులచే సంగీత కచేరీలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షులు పి.వి.నరసింహరాజు, సర్వేశ్వరరావు నిర్వహించారు.

## ప్రాథమిక పాఠశాలలో

# ఓటరు దినోత్సవ కార్యక్రమము



అనంతగిరి : అనంతగిరి మండలంలోని భీంపోలు పంచాయతీలో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఓటరు దినోత్సవ కార్యక్రమము జరిగినది ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గులు పోటీలో గెలుపొందిన కందుకూరి స్వాతి కు మొదటి బహుమతిగా చీఫ్ ఎన్నికల అధికారి నుంచి వచ్చిన సర్టిఫికెట్ అందజేసారు ఈకార్యక్రమంలో వీఆర్వో పల్లి సింహాచలం పాఠశాల ఉపాద్యాయులు వీరమళ్ళ శివశంకర రావు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి



అనకాపల్లి : పట్టంలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. శనివారం నుండి ఆదివారం తెల్లవారు వరకు జాతరను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లును ఉత్సవ కమిటీ చేపట్టింది. అందులో భాగంగా చిన నాల్గురోడ్ల జంక్షన్ నుండి భారీ విద్యుత్ దీప సెట్టింగులను ఏర్పాటు చేసారు. కలకత్తాకు చెందిన లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతుంది. ప్రతీ వీధి విద్యుత్ దీపాల పందిర్లను ఏర్పాటు చేసారు. మున్సిపల్ అధికారులు గవరపాలెం ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సుమారు 45 స్టేజి ప్రోగ్రాలను ఏర్పాటు చేసారు. 15 నేల వేషాలను ఉత్సవ సందర్భంగా ప్రదర్శనకు సిద్ధం చేసారు. శనివారం ఉదయం నుండి ప్రముఖుల దర్శన అనంతరం మూడు గంటల నుండి పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించ నున్నారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమా లను ఏర్పాటు చేసారు. షణ్ముఖ స్వీట్ సెంటర్, వన్‌వే ట్రాఫిక్ జంక్షన్ పరమేశ్వరీ పార్క్ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీప సెట్టింగులు అందర్ని అలరించనున్నాయి. సుమారు లక్ష మంది ఉత్సవాన్ని తిలకించేందుకు వస్తారని అంచనా ఇందుకు అవసరమైన ఏర్పాట్లలో కమిటీ నిమగ్నమై ఉంది.

# గోస్వామి మహరాజ్ పవిత్ర రథయాత్ర

## -ఆధ్యాత్మిక సాంస్కృతిక జానపద కళారూపాలతో ఊరేగింపు



విశాఖపట్నం : శ్రీకృష్ణ చైతన్య మఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ మద్భక్తి వైభవ పూరి గోస్వామి 106వ ఆవర్భావ (జయంతి) దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రధాన కూడలిలో వున్న శ్రీ కృష్ణచైతన్య మఠం పీఠాధిపతి త్రిదండిస్వామి జి.ఎస్.కేశవ్ మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విష్ణుసహస్రనామ పారాయణ భాగవతోపదేశం, భక్తి సంకీర్తన, మహాప్రసాద వితరణ ఏర్పాటు చేసారు. అనంతరం గురుదేవుల విగ్రహాన్ని పవిత్ర రథంపై ఊరేగించారు. జిల్లా పరిషత్ కృష్ణమందిరం వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపు కలెక్టర్ ఆఫీస్, కోస్టల్ బ్యాటరీ, గోకుల్ పార్క్, ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వరకు అత్యంత వైభవంగా సాగింది. ఈ ఊరేగింపులో వేలాదిగా పాల్గొన్న భక్తులు హరేరామ హరేకృష్ణ నామస్మరణతో తన్మయత్మం చెందారు.

HOUSE FOR SALE
విశాఖపట్నం అల్లిపురంలో
గ్రౌండ్‌ఫ్లోర్ 13 లక్షలు,
1వ ఫ్లోర్ 12 లక్షలు
2వ ఫ్లోర్ 11 లక్షలు
మొత్తం కలిపి కూడా అమ్మబడును.
బ్యాంకులోను సదుపాయం కలదు.
సెల్ నెం : 9849655666

## ఈనెల 29 నుండి

# నాటక ప్రదర్శనలు



విజయనగరం : జిల్లా రంగస్థల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29,30,31 తేదీల్లో స్థానిక గురజాడ కళా భారతిలో సాంఘీక, పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని సంఘ గౌరవ అధ్యక్షులు పి.వి.నరసింహరాజు అధ్యక్షులు డి.సర్వేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఈ మేరకు కరపత్రాన్ని విడుదల చేశారు.29న మేడిపళ్ళు, చింతామణి, తప్పెవరిది, 30న ఆలోచిస్తే అన్నీ అవసరమే, బాలల నాటిక, హరిశ్చంద్ర, పాండవ ఉద్యోగ విజయాలు, శ్రీరామరాజ్యం (బుర్రకథ), 31న సభానంతరం కృష్ణరాయభారం, చింతామణి, హరిశ్చంద్రలో కాటిసీను ప్రదర్శనలుంటాయన్నారు. ఈ సమావేశంలో గవర సత్తిబాబు, పిల్లా రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

## - వివిధ పద్దుల క్రింద 34 మందికి రూ. 24,50,000లు



చోడవరం : చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు చేతుల మీదుగా 34మందికి రూ.24,50,000లు సి.ఎం.రిలీఫ్ ఫండ్‌ను తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేసారు. వారిలో గతేడాది హత్యాచారానికి గురైన ఇంటర్మీడియేట్ విద్యార్ధిని పుల్లల పద్మావతి తల్లితండ్రులకు రూ.4,00,000లు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వలన నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పించేందుకు సి.ఎం. తన వంతు సహాయాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బాధితులు ఎవరైనా ఉంటే తక్షణమే తమ వివరాలను కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

243 మంది బూత్ కన్వీనర్లు, 20 మంది బూత్ ఇన్‌ఛార్జిలకు ఎండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు అందజేసారు.

ఈ కార్యక్రమంలో గోవాడ షుగర్స్ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, జెడ్పీటిసి కనిశెట్టి మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల అవగాహన ర్యాలీ

చీడికాడ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చీడికాడలో శుక్రవారం ఓటర్ల అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక కేఏడి జెడ్పీ ఉన్నత పాఠశాల నుండి నాలుగురోడ్ల కూడలి వరకు విద్యార్ధులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్ధులు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ జనవరి 1కి 18 ఏళ్లునిండినవారుంటే విధిగా ఓటు వినియోగించుకోవాలన్నారు. ఈ ర్యాలీలో వి.విజయలక్ష్మి, సత్య నారాయణ, త్రినాధరావు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లపై ఆర్ఎఒకి వినతి



యానాం: ప్రజాపనుల శాఖలో దశాబ్దాలు తరబడి పనిచేస్తున్న ఇంజనీర్ల డిమాండ్లను ప్రభుత్వం తక్షణం అమలుచేయాలని కోరుతూ పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వర రావుకు ప్రజాపనుల శాఖ ఇంజనీర్లు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం సాయంత్రం ఇంజనీర్ల మూకమ్మడి సెలవులు ఐదవ రోజుకు చేరుకోవడంతో ప్రజాపనుల శాఖ కార్యాలయం నుండి ఇంజనీర్లు ర్యాలీగా పరిపాలనాధికారి కార్యాలయానికి చేరుకొని ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలుచేశారు. పెండింగ్‌లో అన్ని సమస్యలను రెండు రోజులలో నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని దానిని నిలబెట్టు కుంటే సోమవారం నుండి విధులకు హాజరు అవుతామని లేదంటే మరో వారంరోజులు మూక్కమడి సెలవులు కొనసాగుతాయన్నారు. పుదుచ్చేరి ప్రజా పనులశాఖ ఇంజనీర్ల అసోసి యేషన్ పిలుపుమేరకు నాలుగు రీజన్లలో ఆందోళన కొనసాగుతుందన్నారు. వీరికి మద్ధతు గా మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమ సంఘ పాల్గొంది.

ఈ కార్యక్రమంలో ప్రజా పనులశాఖ ఎఇ. దారాసుబ్బరాజు, జెఇలు కె. నాగరాజు, ఎంవై హుసేన్, ఎ వీరాసామి, పి. బాస్కరరావు, డి. బాలరాజు, పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా: ఓలేటి



కొత్తపల్లి : శుక్రవారం ఉదయం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు తన స్వగృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఓలేటి రాయ్ భాస్కర్లు మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకా వాద్రాని నియమించడం పట్ల ఓలేటి హర్షం వ్యక్తం చేశారు ప్రియాంక పార్టీలోకి రావడం పార్టీ మరింత బలోపేతం అయిందని ఇందిరాగాంధీ ప్రతిరూపంగా దేశ ప్రజలు చూస్తున్నారని ఓలేటి రాయి భాస్కర్ రావు కొనియాడారు. ఆమె రాకతో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని నిలిపింది అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో ఆమె పర్యటించి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఖుషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు అని రాహుల్ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఓలేటి పేర్కొన్నారు. గత నలభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు ఎక్కడి నుంచి అయినా పోటీచేస్తున్నారా అని విలేకరులు ప్రశ్నించగా ఓలేటి స్పందిస్తూ నాలో ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీతోనే ఉంటానని పార్టీ ఆదేశిస్తే ఎక్కడి నుంచి ఉన్న పోటీ చేస్తానని పేర్కొన్నారు.

# ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలి




భీమునిపట్నం: స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో శుక్రవారం తొమ్మదవ జాతీయ వోటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి పాత బస్సు స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. గంటస్తంభం వద్ద మానవహారం నిర్వహించారు. యువ ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ పి.వి.ఎల్.ఎన్. గంగాధర రావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు వున్న ప్రతీ ఒక్కరూ విని యోగించు కోవాలని అన్నారు. అనంతరం ఓటు హక్కు వినియోగం పై నిర్వహించిన వ్యాస రచన పోటిల్లో విజేతలకు బహుమతులు అంద జేసారు. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఎం.సువర్ణాబాయి, వోటర్లు నమోధు రిజిస్ట్రేషన్ అదికారిణి కె,బాలాత్రిపురసుందరి, డిప్యూటీ తహసిల్దార్ త్రినాద్,భీమిలి ఆర్.ఐ.రామకృష్ణ మండల ప్రజా ప్రజాపరిషత్ విస్తరణ అదికారి కుమార్, విద్యార్థిని విద్యార్దులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి అదనంగా డిప్యూటీ కమీషనర్

అన్నవరం : తూ.గో.జిల్లా రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలలో పరిపాలన పరమైన సౌలభ్యం కొరకు ఒక్కొక్క డిప్యూటీ కమీషనర్ ను నియమించే విధంగా కేడర్ స్ట్రెన్త్ లో అదనంగా చేర్చుతూ ప్రభుత్వం గతంలో జి.ఓ జారీచేసింది. ఈ జి.ఓ ప్రకారం ప్రధాన దేవాలయాలకు దేవదాయ శాఖ కమీషనర్ కేడర్ స్ట్రెన్త్‌కి సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం అన్నవరం ఆలయానికి ఆర్జేసీ కేడర్ లో ఈఓ ఉండగా ఆ తర్వాత అసిస్టెంట్ కమీషనర్ ( ఏసి) హోదాలో ఒకరు ఉన్నారు. యిప్పుడు అదనంగా డిప్యూటీ కమీషనర్ హోదాలో ఒకరిని నియమించవలసి ఉంటుంది. ప్రస్తుతం దేవదాయ శాఖలో ఏసీలను డీసీలుగాను, ఏఈఓ లను ఏసీలుగా పదోన్నతులు చేయవలసిన ఫైల్ ప్రభుత్వం వద్ద గత కొంతకాలంగా పరిశీలనలో ఉన్న నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఇక్కడ ఎవరిని నియమిస్తారనే ఆశక్తి నెలకొంది. త్వరలో ప్రస్తుత ఉత్తర్వుల ప్రకారం ఒక డిప్యూటీ కమీషనర్‌ను నియమించే అవకాశం ఉంది.

## మాజీ సర్పంచ్ నక్క అభయకు పలువురు పరామర్శ

యు కొత్తపల్లి : కొత్త పల్లి మండలం అమీనాబాద్ గ్రామం ఉదయం మాజీ మంత్రి కొప్పన రామ్మోహన్రావు మరియు రాష్ట్ర వైయస్సార్ సిపి కన్వీనర్ రావు చిన్నారావ్ మరియు కార్యకర్తలు మాజీ సర్పంచి నక్క అభయను ఇంటికి వచ్చి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. మంత్రి వెంట వెంగళ సుబ్బారావు తోటకూర మారమ్మ అనంతరం మూలపేట మాజీ సర్పంచ్ కంబాల కనకరాజు పరామర్శించారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. అనంతరం 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమా లను చల్లపల్లి. ప్రసాద్ శర్మ, కూచిబొట్ల.ప్రసాద్, కంపెల్ల.మూర్తి మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు, పాలకమండలి. సభ్యులు కొత్త.కొండబాబు, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం : రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే మన ముఖ్య మంత్రి లక్ష్యమని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి, చిన రాజప్ప అన్నారు. శుక్రవారం ఉదయం పెద్దాపురం మండలంలో గల దివిలి, చంద్రమాంపల్లి, గోరింట గ్రామాలలో మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిలి గ్రామంలో 15 లక్షలతో 3 చర్చలకు శంకుస్థాపన, రూ. 6 లక్షలతో చంద్రమాంపల్లి గ్రామంలో నిర్మించిన సామాజిక వర్గ భవనం ప్రారంభోత్సవం చేశారు. మరియు డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేసిన ఘనత చంద్రబాబుదేనని, మహిళలకు పసుపు, కుంకుమ క్రింద 10 వేలు అందచేయడం, వికలాంగులకు 3 వేలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.

## దివ్యాంగ విద్యార్దులు వారి పూర్వ పాఠశాలలో చేరిక

భీమునిపట్నం: స్థానిక భవిత సెంటర్‌లో చదువుచున్న ఏడుగురు దివ్యాంగ విద్యార్దులు వారి సామర్ధ్యాల కు తగిన నైపుణ్యాలను మెళు కువలను నేర్చుకొని వారి పూర్వ పాఠశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏడుగురు దివ్యాంగ విద్యా ర్థుల వ్యక్తి గత విద్యా ప్రణాళిక లను వారి పూర్వ పాటశాల ప్రదానో పాద్యాలకు అప్పజెప్పారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



కాట్రేనికోన : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జడ్పీ హైస్కూల్ దగ్గర నుండి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఎమ్మార్వో రమేష్ ఎంపీడీవో శర్మ మరియు విద్యార్థులు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమం



కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలో ఎంపీపీ కార్యాలయం వద్ద ఉపాధిహామీ సిబ్బంది మరియు మండల పరిషత్ సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకటేశ్వరరావు పరిపాలనాధికారి వెంకటేశ్వరరావు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'రిటర్ను గిఫ్టు' ఆందోళనలో చంద్రబాబు పధకాలు: దూసర్లపూడి



అన్నవరం : తూ.గో.జిల్లా సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కి నెల రోజుల ముందు చిత్తశుద్ధిలేని శివపూజలాగా చంద్రబాబు సందట్లో సడేమియా రీతిలో పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆంధ్రా కేసీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి.రమణరాజు అన్నారు. రెండేళ్ళ క్రిందట తెలంగాణ తెలుగు రాష్ట్రంలో అక్కడి ముఖ్యమంత్రి కేసీఆర్ జాతి శ్రేయస్సుకై పథకాలు అమలుచేయగా ఆంధ్రా తెలుగు రాష్ట్రంలో మాత్రం ఎన్నికల గారడీగా మురిపిస్తున్న తంతు నడుస్తోందన్నారు. పైగా ప్రతి అంశంలోనూ కేసీఆర్‌తో పోలికపెట్టు కుంటున్న చంద్రబాబు తెలంగాణా ఎన్నికల్లో ఘోరఓటమి పొందినప్పటి నుండి రాజకీయ భవిష్యత్తుపై అభద్రతాభావంతో రిటర్నుగిఫ్టు ఆందోళనలో వున్నట్టనిపిస్తోం దన్నారు. అందుచేతనే రోజుకో హామీ వారానికో పథకం ప్రవేశ పెడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి వుంటే నూతనంగా ప్రవేశపెడుతున్న ప్రజాహితపథకాలు రెండేళ్ళ క్రిందటనే అమలుచేసి వుండే వారన్నారు. ప్రస్తుతం ప్రతి ఆంధ్రుని తలమీద లక్షాపాతిక వేలు అప్పుభారం పడిందని కేంద్రంతోనూ సరిహద్దు తెలంగాణా రాష్ట్రంతోనూ చంద్రబాబు తెచ్చిపెట్టుకున్న స్వీయతగాదాల కారణంగా విభజన హామీల అమలులో దగాపడిన అంధ్రా ప్రగతి మరింత ఎండమావిగా మారిపోయిందని పేర్కొన్నారు. ప్రజలు ఇకమీదట చంద్రబాబుని నమ్మే స్థితిలో లేరని తాను మరలా అధికారంలోకి రాకపోతే ఆంధ్రా అడుగంటి పోతుందని చెప్పడం మరింత అపహాస్యంగా వుందన్నారు. గతంలో ఎన్నడూ లేనంత రీతిగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దివాళా తీసిన దృష్ట్యా ఎన్నికల ముందు మరింత దిగజార్చ కుండా ఆంధ్రాకు రాష్ట్రపతి పాలన లో ఎన్నికలు నిర్వహించడం ఎంతయినా శ్రేయస్కరమని రమణరాజు అన్నారు.

# అవగాహనతోనే హెచ్ఐవి దూరం



కాకినాడ : హెచ్ఐవిని అవగాహనతో మాత్రమే నియంత్రించ వచ్చని భీమా భాయ్ మహిళా మండలి డైరెక్టర్ నందివర్ధనం పేర్కొన్నారు కాకినాడ సమీపంలోని పగడాల పేటలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి అంటించుకునే వ్యాధే గాని అంటువ్యాధి కాదని పేర్కొన్నారు. వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనివాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సభ్యులు కనకాంబరం, అర్జున్ రావు, చంద్ర కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 4న బూత్‌స్థాయి నాయకులతో అమిత్ షా సమావేశం

### – బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి




విశాఖపట్నం: శుక్రవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెహ్రు యువకేంద్ర జాతీయ వైస్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా 7 పార్లమెంట్ నియోజకవర్గాల పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో ఫిబ్రవరి 4వ తేదీన విశాఖపట్నంలో సమావేశమవుతారని తెలియజేసారు. అదేరోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మి నారాయణ చేపట్టే బస్సు యాత్రను ప్రారంభిస్తారని తెలియజేసారు. ప్రధాన మంత్రి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 625 జిల్లాలలో అన్ని యూనివర్సిటీలు, విద్యా సంస్థలలో యూత్ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఈ కార్యక్రమం ఈరోజు నుండి ప్రారంభమయ్యింది అని తెలిపారు. యువత దేశ అభివృద్ధి కొరకు చేపట్టవలసిన చర్యలను, కార్యక్రమాలను యూత్ పార్లమెంట్‌లో చర్చిస్తారు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నుకోబడిన 1200 మంది విద్యార్థులతో పార్లమెంట్ ఆవరణలో ప్రధానమంత్రి నేరుగా సంభాషిస్తారు అని తెలిపారు.

ఓటమి భయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందే అస్త్ర సన్యాసం చేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం, దేశానికి మొదటిసారిగా కంప్యూటర్, మొబైల్ తీసుకువచ్చానని, తన డాష్ బోర్డులో రాష్ట్రంలో ఏం జరుగుతుందో నిత్యం పరిశీలించే ఏకైక ముఖ్యమంత్రినని చెప్పుకునే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓటింగ్ యంత్రాలపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అన్నారు.

అమరావతిలో భూకేటాయింపులో ప్రైవేటు సంస్థలకు లక్ష రూపాయలకు ఎకరం కేటాయించి కేంద్ర ప్రభుత్వ సంస్థలకు అదే ప్రాంతంలోని స్థలాలను ఎకరం 4 కోట్ల రూపాయలకు కేటాయించడాన్ని పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. అదేవిధంగా కులాల మధ్య చిచ్చు పెడుతూ ఇబిసి రేజర్వేషన్ల పై రాజకీయం చేస్తూ కాపులను రాష్ట్ర ముఖ్య మంత్రి మోసం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు వీ నాగేంద్ర, బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యులు సురేంద్ర మోహన్ గారు, నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, నగర ఉపాధ్యక్షులు శాంతారావు, రాష్ట్ర కార్యదర్శి విశ్వతేజ, అశోక్ పాల్గొన్నారు.

# బి.సి. సదస్సును విజయవంతం చేయాలి




భీమునిపట్నం: భీమిలి డివిజన్‌లో రాష్ట్ర మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ...

భీమిలిలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌తో పాటు తగరపు వలస, మదురవాడ మరియు అడవివరం మొత్తం భీమిలి నియోజకవర్గశీలో ఉన్న నాలుగు అన్న క్యాంటీన్‌లకు మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు ఆర్థికసాయంతో ఉచితంగా మూడు పూట్ల భోజనాలు ఏర్పాటు చేయడం అయింది. ఈ కార్యక్రమం గంటా శ్రీనివాసరావు అమ్మ పేరిటా ఉన్న గంటా నారాయనమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరిట ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని. అన్నారు భీమిలి నియజకవర్గంలో ఉన్న 4 అన్న క్యాంటీన్ లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించే ఈ 5/-లు కూడా కట్టవద్దని, ఆ డబ్బులు నేనే చెల్లిస్తామని గంటా శ్రీనివాస్ రావు చెప్పడం అభినందించవలసిన విషయ మని, గంటా నూక రాజు తెలియజేసారు. అదేవిధంగా. ఈ నెల 27వ తారీకున రాజమండ్రిలో జరిగే జయహో బి. సి. సదస్సును విజయవంతం చేయాలని భీమిలి డివిజన్ నుండి కూడా ఎక్కువమంది ఈ సదస్సులో పాల్గొనాలని గంటా నూకరాజు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగీశ్వరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిడుతూరి శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి మారోజు సంజీవకుమార్, ప్రచార కార్యదర్శి ఊళ్ళ దుర్గారావు, కార్యదర్శి కొక్కిరి అప్పన్న, గూడుపు రాజు, యువత అద్యక్షులు కనకల అప్పలనాయుడు, సంకురుబోతు జోగారావు, ఆనందపురం మండల పార్టీ అద్యక్షులు బి.ఆర్.బి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగం గురించి మనకు తెలియని కొన్ని విషయాలు







ఒక దేశపు రాజ్యాంగ అమలు ప్రారంభమైన రోజున ఆ దేశం గణతంత్ర దేశంగా ప్రకటించుకుని, జరుపుకునే జాతీయ దినోత్సవమే 'రిపబ్లిక్ డే'. భారతదేశంలో మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన 26 జనవరి 1950 ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ రోజున బ్రిటీషు కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయిపోయి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైంది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. దేశానికి రాజ్యాంగం తయారుచేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. దీనికి అధ్యక్షులుగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడింది. రాజ్యాంగం తయారు చేయడానికి ఎంతోమంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ప్రజాస్వామ్య విధానంగా రూపుదిద్దారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తించబడింది. అలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26, నుంచి అమలుపరచడంతో భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా రూపొందడంతో పరిణామ దశ పూర్తయ్యింది.

ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానమే ప్రజాస్వామ్యం అని అబ్రహం లింకన్ అన్నాడు. ప్రజాస్వామ్యానికి మూల గ్రంథం లాంటిది మన రాజ్యాంగం. మరి మన రాజ్యాంగం గురించీ,గణతంత్రం గురించీ కొన్ని విషయాలు. రాజ్యాంగం రాత ప్రతిని తయారు చెయ్యడం కొరకు 1947 ఆగస్టు 29 న రాజ్యాంగ సభ ఒక డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు చేసింది. డా.బి.ఆర్.అంబేద్కర్ ఈ కమిటీకి అధ్యక్షుడు..

"భారత ప్రజలమైన మేము, భారత్‌ను సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పరచాలని, దేశ పౌరులందరికీ కింది అంశాలు అందుబాటులో ఉంచాలని సంకల్పించాము, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ,ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, మతావలంబన స్వేచ్ఛ, హోదాలోను, అవకాశాలలోను సమానత్వం, వ్యక్తి గౌరవాన్ని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడి సౌభ్రాత ృత్వాన్ని నెలకొల్పుతామని కూడా దీక్షాబద్ధులమై ఉన్నాము. 1949 నవంబర్ 26వ తేదీన మా రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి, ఆమోదించి, మాకు మేము సమర్పించుకుంటున్నాము.."



భారత ప్రజల అపార త్యాగాల ఫలితంగా దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం సిద్ధించింది. ఫలితంగా అందివచ్చినదే సర్వోత్క ృష్టమైన భారత రాజ్యాంగం. భారత దేశాన్ని సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగాన్ని నిర్మించుకునేందుకు పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, సమానత్వాన్ని చేకూర్చడానికి జాతీయ సమైక్యతనూ, సమగ్రతనూ సంరక్షిస్తూ, సౌభ్రాత ృత్వాన్ని పెంపొందించడానికి, 1949 నవంబరు 26వ తేదీన రాజ్యాంగ నిర్మాణ సభ ఆమోదించి, శాసనంగా రూపొందించుకున్నప్పటికీ, 1950 జనవరి 26 నుంచి 395 అధికరణలు, 22 భాగాలు, 9 షెడ్యూళ్ళతో అమల్లోకి వచ్చింది. ఆ రోజున ప్రపంచానికి భారత దేశం నూతన గణతంత్ర రాజ్యం(రిపబ్లిక్)గా ప్రకటించబడింది. ప్రస్తుతం 447 ఆర్టికల్స్, 26 అధ్యాయాలు, 12 షెడ్యూళ్ళు, 121 సవరణలతో కూడినది ఈ భారత దేశ బ ృహత్ రాజ్యాంగం..

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు.

రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది.

రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.

భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు.

1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటు గా మారింది.

1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది.

మన రాజ్యాంగం యొక్క అసలు ప్రతులు రెండు మాత్రమే ఉన్నాయి, హిందీలో ఒక ప్రతి, ఇంగ్లీష్ లో ఒక ప్రతి ఉన్నాయి, ఆ ప్రతులు పాడవకుండా ఉండేందుకు హీలియం వాయువు నింపిన బ్రీఫ్‌కేసులలో పార్లమెంట్ భవనంలో భద్రపరిచారు, వాటి నకలును ఫోటో కాపీలు మాత్రమే మనకు అందుబాటులో ఉంటాయి.

మన రాజ్యాంగం జనవరి 26వ తేది ఉదయం 10:18 నిమిషాలకు అమలులోకి వచ్చింది.

1930వ సంవత్సరంలో జనవరి 26వ తేదిని స్వాతంత్ర్య దినోత్సవం లేదా పూర్ణ స్వరాజ్ దినోత్సవంగా జరుపుకొనేవారు, అంటే ఆరోజున భారతదేశం పూర్తి స్వేచ్ఛ కోసం పోరాడడానికి నిర్ణయించుకున్న రోజు.

భారత రాజ్యాంగానికి 1935 భారత ప్రభుత్వ చట్టం మూలాధారం అయినప్పటికీ అనేక అంశాలు ఇతర రాజ్యాంగాల నుంచి గ్రహించారు. వాటిలో ముఖ్యమైనవి.

ఏక పౌరసత్వం - బ్రిటన్
పార్లమెంటరీ విధానం - బ్రిటన్
స్పీకర్ పదవి - బ్రిటన్
ప్రాథమిక హక్కులు - అమెరికా
సుప్రీం కోర్టు - అమెరికా
న్యాయ సమీక్షాధికారం - అమెరికా
భారతదేశంలో ఆదేశిక సూత్రాలు - ఐర్లాండ్
రాష్ట్రపతి ఎన్నిక పద్ధతి - ఐర్లాండ్
రాజ్యసభ సభ్యుల నియామకం - ఐర్లాండ్
భారతదేశంలో ప్రాథమిక విధులు - రష్యా
కేంద్ర రాష్ట్ర సంబంధాలు - కెనడా
అత్యవసర పరిస్థితి - వైమర్(జర్మనీ)

ఇలా ఎన్నో దేశాలు,మరెన్నో గ్రంథాలు.. ఎన్నో జాతుల జీవన విధానాలనూ పరిశోధించి ఏర్పరుచుకున్న భారత పరిపాలనా మార్గదర్శ గ్రంథం ఆమోదం పొందిన రోజు స్వతంత్ర్యానంతర భారత దేశం రాజకీయంగా తన కంటూ ఒక స్వంత అస్థిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నరోజు.

గణతంత్ర దినోత్సవం. దేశ సమగ్రతని కాపాడాల్సిన భారత పౌరులమైన మనం ఇంకొక్కసారి మన విజయాని గుండెలదిరేలా "మేరా భారత్ మహాన్" అని ప్రపంచానికి చెప్పే రోజు...

**- గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

## గణిత అవదాని బొమ్మరిల్లు.నాగేశ్వరరావు అష్టవధానం



భీమునిపట్నం: స్థానిక పి.ఎన్.ఎం.జీ.వి.ఎం.సి.హై స్కూల్‌లో వేద గణిత బాస్కరుడు నేరళ్ల నారాయణమూర్తి శిష్యులు గణిత అవదాని బొమ్మరిల్లు.నాగేశ్వరరావు అష్ట వధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు పాటశాల ప్రదానోపాద్యాలు దత్తి ఈశ్వరరావు అద్యక్షత వహించారు.పృచ్ఛకులుగా గణిత ఉపాధ్యాయులు వేరుపండ నాగభూషణరావు, వై.ఈశ్వర రెడ్డి, నరసింగరావు, శ్రీను, జయసుద, అశోక్‌లు వ్యవహరించారు. ఘన మూలం, క్యాలెండర్, మయాచదరం, మొదలైన అవదానం ప్రక్రియాలలో ప్రశ్నలు అడుగుగా అవదాని నాగేశ్వరరావు వేగంగా సమాదానాలు చెప్పారు. ఒకటి నుండి వంద వరకూ సంఖ్యల ఘనములు అత్యంత వేగంగా చెప్పి అందరిని ఆశ్చర్యపరచారు. అష్టవధానం అనంతరం ఉపాద్యులు విద్యార్దులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో భీమిలి మండలం లో ఉన్న అన్ని పాటసాలల విద్యార్థిని విద్యార్దులు ఉపాద్యాలు కాళ్ళ. శ్రీనివాసరావు,అదర్స్ హిందీ ప్రేమీ మండలి అద్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే 6 నుండి సమ్మె




కాకినాడ :సమస్యలు సత్వరం పరిష్కరించకుంటే వచ్చే నెల6 నుండి ఆర్టీసీలో నిరవధిక సమ్మె తప్పదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి జార్జిబాబు హెచ్చరించారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుశుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోవద్ద డిపో అధ్యక్షులు ఆర్.ఇందేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50శాతం ఫిట్‌మెంట్ వెంటనే ఇవ్వాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చెయ్యాలన్నారు. అలాగే సిబ్బంది కుదింపు చర్యలు విరమించుకోవాలన్నారు. బాక్స్ హాలీడే ప్రకటించాలన్నారు. ఈ నెల 28న రిలేనిరాహార దీక్ష, 30న రీజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద మహాధర్నాను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం డిపో అధ్యక్షులు ఇందేశ్ మాట్లాడుతూ డీజిల్ పై పెరుగుతున్న భారాన్ని ప్రభుత్వమే భరించాలని, బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేసారు.మెరుగైన ఫెన్షన్ సౌకర్యం కల్పించాలని,పెండింగ్ ఉన్న వేతన సవరణ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎంఎస్ నారాయణ,ప్రచార కార్యదర్శిజె.రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విఎస్.మణ్యం,కోశాధికారి ఎఎంరావు, బివిడి.ప్రసాద్, పి.యజమాని, బిఎస్ ప్రకాష్, గ్యారేజీ కార్యదర్శి వైవిఎస్ రావు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# చిత్రభాను



## రివ్యూ: మిస్టర్ మజ్ను

తొలి రెండు చిత్రాలు అఖిల్‌కి సరైన ఫలితాన్నివ్వలేదు. అయితే వాటిలో 'హలో' మాత్రం ఆయనలో ఆత్మ విశ్వాసాన్ని పెంచింది. తనపై ఉన్న అంచనాల గురించి ఆలోచించకుండా... తన వయసుకు తగ్గ కథల్ని ఎంచుకోవాలని నిర్ణయించుకున్నాడు. అందుకే మళ్లీ ఒక ప్రేమకథని ఎంచుకున్నాడు. ప్రేమకథలు అక్కినేని కుటుంబ కథానాయకులకి బాగా కలిసొస్తుంటాయి. 'దేవదాస్ మనవడిని, మన్మథుడికి వారసుడిని' అంటూ యంగ్ 'మజ్ను'గా మారిపోయాడు అఖిల్. 'తొలిప్రేమ'తో విజయాన్ని అందుకున్న యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకుడు కావడం... ప్రచార చిత్రాల్లో అఖిల్ సందడి ఆకట్టుకోవడంతో 'మిస్టర్ మజ్ను'పై అంచనాలు పెరిగాయి. మరి చిత్రం ఎలా ఉంది? తెలుసుకుందాం పదండి...

కథేంటంటే: విక్కీ (అఖిల్) యూకేలో ఎంఎస్ చేస్తుంటాడు. అమ్మాయిల్ని క్షణాల్లో ఆకర్షించడం అతని ప్రత్యేకత. అలా తనకి చాలామంది గర్ల్‌ఫ్రెండ్స్ ఉంటారు. నిక్కీ (నిధి అగర్వాల్) మాత్రం తనకి కాబోయేవాడు శ్రీరాముడిలా ఉండాలని కలలు కనే ఓ సాధారణ అమ్మాయి. విక్కీని, అతని మనస్తత్వాన్ని చూసి అసహ్యించుకుంటుంది. ఇద్దరూ ఒకే ఫ్లైట్‌లో భారత్‌కు వచ్చాక, తాము బంధువులమే అన్న విషయం తెలుస్తుంది. ఒకరి ఇంటికి మరొకరు వచ్చిపోయే క్రమంలో విక్కీ అసలు మనసేంటో తెలుసుకుని అతని ప్రేమలో పడుతుంది నిక్కీ. కానీ తనకి ఎక్కువ రోజులు ప్రేమించడం తెలియదని చెప్పడంతో, మొదట రెండు నెలలు ప్రేమించుకుని చూద్దాం అంటుంది. అలా ప్రేమ ప్రయాణం మొదలయ్యాక వాళ్లిద్దరి మధ్య ఏం జరిగింది? ఇద్దరూ కలిసి జీవితాన్ని పంచుకున్నారా లేదా? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: భిన్న మనస్తత్వాలున్న ఒక అబ్బాయి, అమ్మాయి మధ్య సాగే సంఘర్షణే ఈ చిత్రం. అప్పటిదాకా కాసనోవాగా కనిపించి అమ్మాయిలనంతా పొగిడేస్తూ వాళ్లతో ముద్దు ముచ్చట్లు చెప్పుకొంటూ సరదాగా గడిపే ఓ అబ్బాయి జీవితంలోకి... ఉన్నట్టుండి ప్రేమ పేరుతో ఒక అమ్మాయి వచ్చి తనకి నచ్చినట్టుగా, తానే ప్రపంచంగా భావిస్తూ గడపాలని కోరుకునే పరిస్థితి వస్తే ఏం జరుగుతుందనే విషయాన్ని ఆసరాగా చేసుకుని ఈ సినిమా తీశాడు దర్శకుడు. అప్పటిదాకా అమ్మాయిల్ని ఆకర్షించడమే తెలిసిన అబ్బాయికి, నిజమైన ప్రేమేంటో తెలిశాక ఆ అమ్మాయి కోసం ఏం చేశాడు? ఎంత దూరం వెళ్లాడనేది కూడా ఇందులో చూడొచ్చు. కథ కంటే కూడా హీరో, హీరోయిన్ల పాత్రలే ఈ సినిమాకి మూలం. యువ మన్మథుడిగా అఖిల్ చేసే సందడితో సినిమా ఆరంభమవుతుంది. తొలి అరగంట వరకు ఆ నేపథ్యంలోనే వినోదం పండింది. హీరో, హీరోయిన్లు ఇద్దరూ ఇండియాకి వచ్చాక వాళ్ల కుటుంబాలు పరిచయమవుతాయి. ఆ నేపథ్యంలో వచ్చే కొన్ని సెంటిమెంట్ సన్నివేశాలు, హాస్యం, ఆ తర్వాత ప్రేమ, బ్రేకప్‌తో తొలి సగభాగం ముగుస్తుంది. ప్రథమార్ధం వరకు కొంత సంఘర్షణ కనిపిస్తుంది.

నాయకానాయికల భిన్న మనస్తత్వాలు... ఇద్దరూ ప్రేమలో ఉన్నా పొసగని మనసులు, దాంతో ఇద్దరి మధ్య బంధానికి బీటలు వారడం వంటి సన్నివేశాలు ఆసక్తికరంగానే అనిపిస్తాయి. కానీ ద్వితీయార్ధంలోనే కొత్తగా చెప్పడానికి విషయమేమీ దొరకలేదు. తొలిసారి హార్ట్ బ్రేక్ అంటే ఏంటో అనుభవమైన కథానాయకుడు... తాను కాదనుకున్న అమ్మాయి కోసం మళ్లీ లండన్ వెళతాడు. అక్కడ ఆమెని మళ్లీ ప్రేమలో దించేందుకు ప్రయత్నిస్తాడు. క్లైమాక్స్ వరకు కథానాయకుడికి అదొక్కటే పని కావడంతో సన్నివేశాలు సాగదీతగా అనిపిస్తాయి తప్ప కొత్తదనం కనిపించదు. హైపర్ ఆది సందడితో పాటు... చిన్న పిల్లాడి అంతరంగాన్ని యానిమేషన్ బొమ్మతో చెప్పించిన సన్నివేశాలు కాసింత హాస్యాన్ని పంచుతాయి కానీ.. కథలో సంక్లిష్టత మాత్రం కొరవడింది. అసలు కథ కంటే కథనాన్నే ఆసరాగా చేసుకుని ఈ సినిమాని తీశాడు దర్శకుడు. ఆ ప్రయత్నం చేస్తున్నప్పుడు సన్నివేశాల్లో సంఘర్షణ మెండుగా పండాలి. కానీ ఈ సినిమాలో అది జరగలేదు. పతాక సన్నివేశాలు కూడా సాదాసీదాగానే అనిపిస్తాయి.

ఎవరెలా చేశారంటే: అఖిల్ కాసనోవాగా ఆకట్టుకునేలా నటించాడు. కానీ భావోద్వేగాలు పండించాల్సిన సన్నివేశాల్లో హావభావాల పరంగా ఆయన మరింత రాటుదేలాల్సిన అవసరం ఉందనిపిస్తుంది. డ్యాన్సుల పరంగా అఖిల్ మరోసారి తన ప్రతిభని చూపెట్టాడు. నిధి అగర్వాల్ కథానాయకుడితో సమానంగా తెరపై కనిపిస్తుంది. ఆమె అందం, అభినయం పరంగా ఫర్వాలేదనిపిస్తుంది. ప్రియదర్శి, విద్యుల్లేఖ రామన్, సుబ్బరాజు, హైపర్ ఆది తదితరులు పాత్రల పరిధి మేరకు నవ్వించారు. రావు రమేష్, జయప్రకాష్, నాగబాబు, పవిత్ర లోకేష్, సితారతో పాటు పలువురు క్యారెక్టర్ నటులు తెరపై కనిపిస్తారు. కానీ వారి పాత్రలకి ప్రాధాన్యం తక్కువే. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. తమన్ సంగీతం బాగుంది. జార్జ్ కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది. ఇతర అన్ని విభాగాలు కూడా దర్శకుడి ఆలోచనలకి తగ్గట్టుగా పనిచేశాయి. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. దర్శకుడు వెంకీ అట్లూరి తొలి సినిమా 'తొలిప్రేమ' తరహాలోనే మరోసారి ప్రేమకథని ఎంచుకొని ఈ సినిమా చేశాడు. అయితే రచన పరంగా, కథ పరంగా తొలి సినిమా తరహా మేజిక్ ఇందులో కనిపించదు.

# ఘనంగా జెండా ఊంచా రహే హమారా..

**25,000 చ.అ. త్రివర్ణ పతాక ప్రదర్శన .. త్రివర్ణ పతాక స్ఫూర్తితోనే స్వాతంత్ర్యం సాకారం**

**ముఖ్య అతిథిగా మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం : జాతీయ ఓటర్ల దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, హాసినీ ఎస్టేట్స్ మరియు విశాఖ ఆటో ఫైనాన్స్ సంయుక్తంగా జెండా ఊంచా రహే హమారా 25,000 వేల చ.అ. త్రివర్ణ పతాకాన్ని 5,000 మంది విద్యార్థులతో జీవియంసీ సెంట్రల్ పార్క్ గాంధీ విగ్రహం వద్ద నుండి పార్క్ చుట్టూ ఫ్లాగ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రివర్ణ పతాకం స్ఫూర్తితోనే స్వాతంత్ర్యం సాకారమైందని, జెండాలో గల మూడు రంగులు ధైర్యానికి, శాంతికి, పాడిపంటలకు చిహ్నాలని, ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ మరియు జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యలను స్మరించుకోవాలన్నాని అన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం, 70వ గణతంత్ర వేడుకలలో భాగంగా విద్యార్థులలో జాతీయ సమైక్యతను పెంపొందించేందు కృషి చేస్తున్న స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ సభ్యులను అభినందించారు,

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపీ కింజరాపు ప్రభాకర్, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేటి బసవ కృష్ణ మూర్తి, హాసిని ఎస్టేట్స్ డైరెక్టర్ కె.రమణ రాజు, మాజీ ఎంపిపి కోరాడ రాజబాబు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షుడు డా.సుంకరి రమణ మూర్తి, ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ కార్యవర్గ సభ్యులు గనిపె సునీల్, కర్రి నరేష్, లండ అఖిల్, బి.కీర్తన, యు. గోవర్ధిని, ఏలూరి నాగదీప్, మోకా వినయ్, క్లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య క్యాంపస్‌లో విద్యార్థి అనుమానాస్పద మృతి



మధురవాడ : విలువలతో కూడిన విద్యను అందిస్తారని లక్షలాది రూపాయలు వెచ్చించి ఊరుకాని ఉరు తీసుకొచ్చి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తే సదరు విద్యార్థి విగత జీవుడై తల్లిదండ్రులకు కనిపించడంతో వారి ఆవేదనకు అంతులేకుండా పోయింది . జివిఎంసి నాలుగో వార్డు పరిధి మారికవలస చైతన్య క్యాంపస్‌లో శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది . వివరాలలోకి వెళ్తే..

కొత్త బయపురెడ్డి గ్రామం నర్సీపట్నం మండలం ప్రాంతానికి చెందిన బయపురెడ్డి అయ్యప్ప హేమంత్ నాయుడు (16) మారికివలస శ్రీ చైతన్య కళాశాలలో భగీరథ బ్లాకులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు . ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ కేంపస్‌లోనే హేమంత్ ఆత్మహత్య చేసుకున్నాడు ,ఈ విషయం తెలుసుకున్న కళాశాల నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా , తల్లితండ్రులకి సమాచారం అందించకుండా మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న పీఎం పాలెం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు .

# గీతం వైద్య విజ్ఞాన ప్రదర్శనకు అనూహ్య స్పందన

**నగరంలోని కళాశాలల నుంచి పోటెత్తిన విద్యార్థాలు**

సాగర్‌నగర్ : విద్యార్థులలో వైద్య విజ్ఞానం పట్ల అవగాహన పెంచడంతో పాటు వైద్య కళాశాలల ద్వారా మనవ దేహంలోని వివిధ అవయవాలు క్రియలను ప్రత్యేక్షంగా తెలుసుకునేందుకు గాను గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన ప్రదర్శనకు అనూహ్యస్పందన లభిస్తోంది. ప్రదర్శనలో రెండవరోజైన శుక్రవారం నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కళాశాలల విధార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పాఠ్య పుస్తకాలలో కనిపించే శరీరంలో గుండె, మూత్రపిండాలు, మానవ మెదడు వంటి విడిభాగాలను వైద్య విజ్ఞాన ప్రదర్శనలో ఉంచడంతో ఆసక్తితో తిలకించారు మానవ అస్థిపంజరంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన విద్యార్థులను ప్రధానంగా ఆకర్షిస్తోంది. వలంటీర్లుగా వ్యవహరిస్తున్న గీతం వైద్య విద్యార్థులు వివిధ వేషధానణలతో పోషక ఆహారం గూర్చి సందర్శకులకు ఆసక్తిగా వివరించడం ప్రశంసలు అందుకుంటోంది.విద్యార్థులతో పాటు దూర ప్రాంతాల నుంచి హాజరవుతున్న సాధారన ప్రజలకు



శారీరక బరువు, ఎముకల సాంద్రత, రక్తపోటు, రక్తగ్రూపు తెలుసుకోవడానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలోని ఆపరేషన్ ధియేలర్‌లతో పాటు వివిధ రకాల శారీరక రోగాల నిర్ధారణకు వినియోగించే పరికరాల సహితం ప్రదర్శనలో ఉంచడం గమనార్హం.కాగా ఈ ప్రదర్శనను జనవరి 27వ తేదీ వరుకు కొనసాగిస్తామని గీతం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు.

## జట్టులో చోటు కోసం విపరీతమైన పోటీ

**శిఖర్ ధవన్**

మౌంట్ మాంగనూయ్: యువ ఆటగాళ్ల రాకతో జట్టులో చోటు కోసం విపరీతమైన పోటీ నెలకొందని టీమిండియా ఓపెనర్ శిఖర్ ధవన్ అన్నాడు. యువ ఆటగాళ్లు త్వరగా పరిణితి సాధిస్తూ జట్టులో పోటీ పెంచుతున్నారని పేర్కొన్నాడు. ఫలితంగా జట్టులోని ప్రతి ఒక్కరు చోటు కోసం పోరాడాల్సి వస్తోందన్నాడు. తుది జట్టు సంగతి పక్కన పెడితే అంతకుముందు ఎంపిక చేసే 15మందికీ విపరీతమైన పోటీ ఉంటోందన్నాడు.



*విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఆశీస్సులతో గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు తలపెట్టిన సహస్ర చండీయాగం, రాజశ్యామల యాగం, చతుర్వేద మహాయాగం, సప్తశతి యాగం, రుద్రమహాయాగం మహా పూర్ణాహుతి దిగ్విజయంగా జరిగింది.*




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com